సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
25.2.2024



# పాకిస్తాన్ యాచకులు సౌదీకి

## రెండు లక్షల ఖర్చుతో ఉమ్రా వీసా

## చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**తమ డిమాండ్ల సాధన కోసం అన్నదాతలు మరోసారి రోడ్డెక్కారు. దేశ రాజధాని ఢిల్లీకి మెగా మార్చ్ నిర్వహించిన రైతులు.. తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు విఫలం కావడంతో మరోసారి ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మీ అభిప్రాయం ఏమిటి?**

**– విజయరాజశేఖర్, హైదరాబాద్**

అవును విజయగారూ వరుసగా చర్చలు జరుపుతున్న కేంద్రం– రైతుల నడుమ ఏకాభిప్రాయం కుదరక పోవటం వల్లే విఫలమవుతున్నట్టు కనిపిస్తోంది. అయితే ఇప్పటివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నదాతల నిరసనలపై ఎక్కడా బహిరంగంగా స్పందించలేదు. ఈ క్రమంలోనే తాజాగా రైతుల గురించి ప్రధాని మోదీ.. ట్వీట్ చేయడం గమనార్హం. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని నే రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నటం గమనార్హం.

చెరకు పంటకు గిట్టుబాటు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్ వేదికగా స్పందించి, దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని . ఇందులో భాగంగానే చెరకు పంట కొనుగోలు ధర పెంచుతూ కేంద్ర మంత్రివర్గం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది అని ప్రధాని మోదీ ట్వీట్ చేసిన విషయం గమనించాలి. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది. దీంతో చెరకు పంట మద్దతు ధర క్వింటాల్‌కు రూ.340 అయింది. 2023–24 ఏడాదితో పోలిస్తే ఇది 8 శాతం అధికమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఈ పెంచిన చెరకు పంట మద్దతు ధర ఈ ఏడాది అక్టోబరు 1 వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నాయి.

కనీస మద్దతు ధర కల్పించేందుకు చట్టం చేయడం సహా వివిధ రకాల డిమాండ్లతో దేశ వ్యాప్తంగా ఉన్న రైతులు ఢిల్లీ చలో మెగా మార్చ్‌ను చేపట్టారు. ఈ నెల 13 వ తేదీ నుంచి పంజాబ్–హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేలాది మంది అన్నదాతలు బైఠాయించి ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోకి ప్రవేశించేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తుండగా.. కేంద్రం పోలీసులు, భద్రతా బలగాలతో వారిని అడ్డుకుంటోంది. అటు.. ఇప్పటికే 4 దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి సంతృప్తికరమైన నిర్ణయం రాలేదు. ఈ నేపథ్యంలోనే మరోసారి చర్చలకు రావాలని రైతు సంఘాల నేతలను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ సారి ఏం జరగనుందో చూడాలి.

**భారతావనిలో పాము కాట్లకు బలవుతున్న ప్రజలను కాపాడేందుకు పాము విషానికి విరుగుడను బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) పరిశోధకులు కనిపెట్టడంలో విజయం సాధించారన్న వార్తలు వస్తున్నాయి. ఇది నిజంగా శుభ పరిణామం. మీరేమంటారు.**


**– బి. జయలక్ష్మి, విజయవాడ**

మీరన్నది నిజమే జయలక్ష్మి గారూ.... అమెరికాకు చెందిన స్క్రిప్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలతో కలిసి ఐఐఎస్సీ ఈ పరిశోధన చేపట్టారు. పాము కాటు వేసినప్పుడు రక్తంలోకి విడుదలయ్యే ప్రాణాంతక విష పదార్థాలను నిర్వీర్యం చేసే మానవ యాంటీబాడీని ప్రయోగశాలలో కృత్రిమంగా సృష్టించారు. హెచ్ఐవీ, కోవిడ్–19 వైరస్‌లను ఎదుర్కొనే యాంటీబాడీల అధ్యయనం ఈ పరిశోధనకు ప్రాతిపదికగా నిలిచిందనే చెప్పాలి. తాము తయారుచేసిన సింథటిక్ యాంటీబాడీ త్రాచుపాము, కింగ్ కోబ్రా, కట్లపాము, బ్లాక్‌మాంబా వంటి అత్యంత ప్రమాదకర సర్పాల విషాన్ని ఎదుర్కోగలదని పరిశోధకులు పేర్కొన్నారు. ప్రస్తుతం చికిత్సలో ఉపయోగించే యాంటీ–వీనమ్ గుర్రాలు, కంచర గాడిదలకు పాము విషాన్ని ఎక్కించి తయారుచేస్తున్నారు. ఈ విధానంతో ఆ జంతువులకు హానికరంగా పరిణమిస్తోంది. తాజా పరిశోధనతో ప్రయోగశాలలోనే సింథటిక్ యాంటీబాడీలను తయారుచేయడం వీలవుతోంది. ఈ పరిశోధన ఫలితాలను సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ అనే జర్నల్‌లో ప్రచురించారు. సీఈఎస్ పీహెచ్‌డీ విద్యార్థి, పరిశోధన కో–ఆథర్ సెంజి లక్ష్మే మాట్లాడుతూ.. పాముకాటు చికిత్స కోసం ప్రయోగశాలలో యాండీబాడీలను అభివృద్ధి చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు.

భారత్, సబ్–సహారా ఆఫ్రికాలో ఏటా వేలాది పాముకాటు మరణాలు నమోదవుతున్నాయి. గుర్రాలు, కంచర గాడిదలకు పాము విషాన్ని ఎక్కించి తయారుచేయడం వల్ల ఈ జంతువులు వివిధ బ్యాక్టీరియా, వైరస్‌లకు గురవుతాయని దీని ఫలితంగా వచ్చే యాంటీ–వీనమ్‌లలో చికిత్సాపరంగా అనవసరమైన సూక్ష్మజీవులకు యాంటీబాడీలుగా కూడా ఉంటాయని చెప్పారు. 'ప్రస్తుత యాంటీ–వీనమ్ సీసాలో 10% కంటే తక్కువ పాము విషం విషాన్ని నిరోధించే యాంటీబాడీలు కలిగి ఉన్నట్టు పరిశోధనలో తేలిందని' ఈ అధ్యయనంలో పాల్గొన్న సీఈఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ కార్తీక్ సునగర్ చెప్పిన విషయం గమనార్హం.

## లెజెండ్

# జ్ఞానఖడ్గం సంతు రవిదాస్



భారతదేశ చరిత్ర గతిని మార్చిన గొప్ప సామాజిక సాంస్కృతిక రాజకీయ విప్లవకారులలో ఒకరు సంతు రవిదాస్ ఇతను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసి జిల్లాలో గోవర్ధనపురి గ్రామంలో గంగ నది ఒడ్డున ఫిబ్రవరి 24 న 1400 సంవత్సరంలో సంతోష్ దాస్, కల్సిదేవి లకి జన్మించాడు.రవిదాస్ కి 12 వ ఏటా లోనదేవి తో వివాహం జరిగింది వీరికి విజయ్ దాస్ అనే కుమారుడు ఉన్నాడు. ఆనాటి నుండి నేటి వరకు భారతదేశ చరిత్రలో మనువాదానికి మాదిగల మానవత వాదానికి మధ్య నిరంతరం భావజాల సంఘర్షణ యుద్ధం జరుగుతూనే ఉంది బానిసత్వాన్ని సమర్ధించే మనువాదానికి స్వేచ్ఛ సమానత్వం సోదరుభావం కోరుకునే మాదిగ వాదానికి మధ్య సామరసత్య కురదరు. భారతదేశంలో పుట్టిన బౌద్ధాన్ని హింసాత్మక పద్ధతుల ద్వారా సర్వనాశనం చేసి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకి మనువాదులు ప్రాణం పోస్తే, ఈ అసమానతలను రూపుమాపడానికి జీవనదిల ప్రవహిస్తున్న మనువాదానికి అడ్డుకట్ట వేయడానికి గంగా నది ఒడ్డున చెప్పులు కుట్టే చమర్(మాదిగ) కులంలో పుట్టిన గొప్ప సామాజిక సాంస్కృతిక విముక్తి ఉద్యమ నిర్మాతనే సంతు రవిదాస్. మనువాదానికి అడ్డు అదుపు లేకుండా వ్యాపిస్తున్న చోట కుల, మతాలు లేవు మనుషులందరూ సమానమనే సిద్ధాంతంతో ఒక చమర్(మాదిగ) వ్యక్తి బోధనలు చేయడం మహా విప్లవమే. రవిదాస్ కంటే ముందు ఎందరో సంఘసంస్కర్తలు పనిచేసినప్పటికీ అట్టడుగు స్థాయి ఉండి వచ్చిన రవిదాస్ తీసుకొచ్చిన సిద్ధాంతం విప్లవాత్మకమైనదిగా చెప్పవచ్చు ఎందుకంటే కుల వ్యవస్థ వల్ల ఈ సమాజంలో అత్యధికంగా బాధింప బడుతున్న ఆ సమాజం నుండే ఒక గొప్ప యోధుడు పుట్టడం మామూలు విప్లవంగా భావించకూడదు. బుద్ధుడు చెప్పిన విలువలకి సరి సమానంగా ఉంటాయి సంతు రవిదాస్ బోధనలు. బుద్ధుడు ఆనాడు తన బోధనలతో ఎందరో రాజులను మెప్పించి బుద్ధిజం తీసుకునేలా జ్ఞానబోధ చేస్తే సంతు రవిదాస్ కూడా తన కీర్తనల ద్వారా ఎందరో రాజులని తన మార్గంలో నడిచేలా నూతన సమాధర్మన్ని తీసుకొచ్చాడు. అస్పృశులు జ్ఞానార్జన, జ్ఞాన బోధ చేయడం తప్పని చెప్తుంటే వాటికి వ్యతిరేకంగా మనుషుల మధ్య ప్రేమ కరుణ మానవత్వం సమానత్వం స్వేచ్ఛ సోదర భావాలు ఉండడమే నిజమైన జ్ఞానమని సంతు రవిదాస్ చెప్పడం ఆనాటి మనువాద బ్రాహ్మణులకి మింగుడు పడక నాడు కాశీ ని పాలిస్తున్న రాజా నరేష్ జికి బ్రాహ్మణులు ఫిర్యాదు చేయడం వల్ల రాజా ధర్మం ప్రకారం సంతు రవిదాస్ ని శిక్షించమని రాజు ను ఆజ్ఞాపిస్తారు కానీ సంతు రవిదాస్ తన జ్ఞాన బోధనలతో ఆ రాజుకి జ్ఞానోదయం చేసి తనకి అనుకూలంగా వశరచుకుంటాడు ఇలా ఎందరో రాజులని మెప్పించి సంతు రవిదాస్ బ్రాహ్మణులకు ముచ్చమటలు పట్టించాడు అంతేకాకుండా తనకు నచ్చిన మార్గంలో వెళ్తూ తన బోధనలు చెప్పుకునేలా ఎందరో రాజుల ద్వారా సంతు రవిదాస్ అవకాశాల్ని సృష్టించుకున్నాడు. మీరా బాయి , రాణి ఝాలా, రాజా పిపా , రాజా సికందర్ లోధి , గురునానక్ , రాజా బహదూర్ షా, రాణి రతన్ కున్వర్, రాజా నగర్ మాల్, పండిట్ శారదా రామ్, రాజా చందర్ పర్తాప్, బీబీ భన్మతి, పండిట్ గంగా రామ్, రామ్ లాల్, రాజా బైన్ సింగ్, రాణా సంగ , రాజా చంద్రహంస్, గురు కబీర్ , గురు తర్లోచన్, గురు సాధన సెహన్ ప్రముఖ ఎందరో రాజులు రాణులు సంత్ రావిదాస్ బోధనలకి ప్రభావితులయ్యి శిష్యులుగా ఉన్నారు. దేవుడిని అడ్డుగా పెట్టుకొని మనువాద బ్రాహ్మణులు తీసుకొచ్చిన అసమానతలకు వ్యతిరేకంగా సంఘపరివర్తన ఒక ప్రాంతానికి సంబంధించిన విషయంగా భావించకుండా దేవుడు నిరాకరుడని భావిస్తూ మనుషులంతా సమానమని చెప్తూ తన సామాజిక సాంస్కృతిక విప్లవాన్ని ఉత్తరప్రదేశ్, ఉత్తరభారతం దాటి దక్షిణ భారతాన్ని కూడా సంతు రవిదాస్ ప్రభావితం చేశాడు. తొలిసారి సంతు రవిదాస్ ఉత్తర భారతాన్ని సందర్శించినప్పుడు కబీరు, త్రిలోచన్, ధన్నాజీలు రవిదాసుతో కలిసి పర్యటించారు. హైదరాబాద్ ప్రాంతాన్ని రవిదాస్ సందర్శించినప్పుడు వారి తత్వాన్ని చమర్(మాదిగలు) స్వీకరించారు. నేటికీ హైదరాబాదులో లక్షల మంది అనుచరులు రవిదాస్ కి ఉన్నారు. రవిదాస్ తను పుట్టిన కులాన్ని గొప్పగా భావిస్తూ తన తత్వంతో అనేకమంది రాజులను మెప్పిస్తూ మాదిగలని గొప్పవారిగా వారితో కూడా భావించేలా తన ప్రభావాన్ని చూపించగలిగాడు. రవిదాసు మంచి అందగాడు, ఆజానుబావుడు అపారమైన జ్ఞానశైలి తన స్వరంతో, తన కీర్తనలతో ప్రజలని వశపరచుకునేవాడు నాకు నీకు మధ్య నీకు నాకు మధ్య కులమత అడ్డుగోడలేంటి..? మనుషులందరూ సమానమే అని చెప్తూ మనువాద బ్రహ్మణులకి ముచ్చెమటలు పట్టించేవాడు.

**పుల్లెంల గణేష్ , 9553041549**

(మిగతా వచ్చేవారం)


# నవ కవిత్వం

## నాన్న నవ్వు

చూస్తూ చూస్తూనే రోజులు గడిచి
పోయాయి
నాకింకా జ్ఞాపకం వీధి చివరి
సర్కారు బడిలో
నాన్న నన్నూ చెల్లాయిని షరీక్
చేసిన రోజు...
పోనవి మేం మారాం చేసినప్పుడల్లా
పిప్పరమెంటు కొనిచ్చిన రోజు...
అప్పుడైతే నాన్నే మాకాదర్శం...
అందరిలా లౌక్యంగా ఉండాలని
నీతి నిజాయితీలు అన్నం పెట్టవని
మిత్రులు పోరు పెడుతుంటే :
తాయెత్తులు కట్టుకొమ్మని
శకునాలను పట్టించుకోవాలని
కూడా
వారు బతిమిలాడుతుంటే :
వినీ వినిపించనట్టుగా నవ్విన
నాన్న నవ్వు నాకింకా జ్ఞాపకం...
కష్టాన్ని నమ్మిన వారెవ్వటికీ
చెడిపోరని
ఆయన నమ్మిక శాస్త్రవిజ్ఞానం
నాకింకా జ్ఞాపకం ...
అవును...
చూస్తూ చూస్తూనే రోజులు గడిచి
పోయాయి
చూస్తూ చూస్తూనే రోజులూ మారి
పోయాయి...
ఊరి చివరి ఇంటర్నేషనల్ స్కూల్లో
మా పాపని బాబుని నే
వేయలేకపోతే
ఆటోలో పోమని వారు మారాం
చేసినప్పుడల్లా
వారెక్కాలనుకునే కారు నేనెప్పటికీ
కొనలేకపోతే
అడిగింది అడిగినట్టు ఇచ్చి ఉద్యోగం
ఇప్పించలేని
నాన్న నీతి నిజాయితీదే తప్పా?
అందరిలా ఆయన లౌక్యంగా
వుండుంటే
కట్నం ఇవ్వడం తప్పు
కాదనుకోనుంటే
చెల్లాయి ఎర్రబస్సులో కాక
కొత్త కారులో ఇంటి కొస్తూ
వుండేదేమో...
ఆ చేతికి ఈ నడుముకు
తాయెత్తులు కట్టుకుంటూ
శకునాలను పట్టించుకుంటూ
గంటల పంచాంగం చూసే
బయటకు వెళుతూ వున్నా
ఎందుకు ఇంకా జీవితంలో
కుదురుకుంది లేదు?
ఆ హారతిపల్లెం చర్చిగంట
ఆకుపచ్చని ఆశీర్వాదం
ఎందుకు నాపై ఇంకా కరుణ
చూయించడం లేదు?
కష్టాన్ని నమ్మిన వారెవ్వటికీ
చెడిపోరనేది పాతమాటేనా
ఇప్పుడంత ఈజీమనేనా...
నాన్న ఆదర్శం నా కెందుకీ రోజు
చేతగాని తనమనిపిస్తోంది
అమ్మేమో తనకెపుడూ నాన్న నవ్వు
వినిపిస్తున్నదంటోంది
ఐనా, ఇంతకీ.... మారింది...
ఎవరు?
మారాల్సింది ఎవరు?
అవునూ.....
మా నాన్న నవ్వు మీకేమైనా
వినిపిస్తోందా?

**అశోక్ గుంటుక**
**9908144099**

# లేఖలు




**ముఖచిత్ర కథనం బాగుంది**

రష్యా రాజ్యకాంక్షకు ఉక్రోయిన్ పట్టుబిగువలకు గాజాలోని చిన్నారుల భవిష్యత్ గాఢాధకార మవుతున్న విషయాన్ని రచయిత వివి రావుగారూ సవివరంగా వివరించారు. ఈ వ్యాస రచయితకు ప్రచురించిన పత్రికా యాజమాన్యానికి ధన్యవాదాలు , ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురించ చాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవా దాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్థవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే ధారావాహిక మెచ్చు కోలు గా ఉంది. రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

# మేడారం జాతర


మేడారం జాతర
తెలంగాణ జన జాతర
పూనకాల ప్రభంజనం
మొక్కుబడుల సమర్పణం
సమ్మక్క సారలమ్మ నామస్మరణం
నిలువెత్తు బంగారం ( బెల్లం )
కోళ్ళ,మేకపోతుల బలులు
కోయ పూజారుల పూజలు
గిరిజనులు, హరిజనులు
పురజనులు,ధనిక, పేద , బడుగు
బలహీన వర్గాల తేడా తెలియని
అమ్మోరుల వేడుక
యువతి, యువకుల నృత్యాలు
శివసత్తుల సిగాలు
పిల్లల కేరింతలు
వ్యాపారస్తుల అమ్మకాల జోరు
రెండేళ్ళకోసారి వచ్చే ఉత్సవం
జనం గుంపు గుంపులుగా
నగరం వదిలి దట్టమైన అడవి
ప్రయాణం
పండుగ పసందులు
వినోదాల కోలాహలం
చిలుకల గుట్ట, పైడంగి రాజు కాలువ,
సమ్మక్క సారక్క గద్దె
ఎటు చూసినా జనమే జనం
సమ్మక్కసారక్కకు పడతారు నీరాజనం
భూమి ఈనిందా అనే భావన
భక్తి పారవశ్యంతో ప్రజల తన్మయత్వం
నాయకుల హడావుడి
బస్సులు, కార్లు, బండ్లు,స్కూటర్లు
కాలి నడకన బయలు
మేడారం జాతరకే చేరు
జంపన్న వాగులో స్నానం




ఎన్నో జన్మల పుణ్యఫలం
సమ్మక్క సారలమ్మ పోరాట పటిమ
ఈనాటి మహిళలకు స్ఫూర్తి పాఠం
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక,
తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ
రాష్ట్రాల
భక్తులకు ప్రత్యేక బస్సులు
గిరిజన సంస్కృతి, సంప్రదాయాల
ప్రతీక
తెలంగాణ ఆచార వ్యవహారాల పతాక
సమ్మక్క సారలమ్మ ఉత్సవాల గీతిక
సమ్మక్క వేడుకలకు పోటీ, సాటి
లేదిక
అధికార, ప్రతిపక్ష నాయకులకు
ప్రజలను ఆకర్షించడానికి మంచి
వేదిక
ప్రజలఓర్పు సహనం భక్తిగీతాల మేళా

**డాక్టర్. విజయ భాస్కర్,**
**9290826988**

ఫన్చ్






# సూర్య బుడత

## బాలల కథ

## అంతా మన మంచికే

తడుకుపేటలో తిరుమలయ్య అనే ఊరి పెద్ద ఉండేవాడు. న్యాయం కోసం వచ్చిన వారికీ సరైన తీర్పు చెబుతాడన్న నమ్మకం వుంది .అందుకే చుట్టుప్రక్కల గ్రామాల వారు న్యాయం కోసం పోలీసుల దగ్గరకు ,కోర్టుల దగ్గరకు వెళ్లకుండా తిరుమలయ్య దగ్గరకు వచ్చి తీర్పు చెప్పమని వచ్చేవారు.

ఒక రోజు ప్రక్క గ్రామం నుండి దేవేంద్రుడు అనే యువకుడు

"ఇంతకు నీ సమస్య ఏమిటి అడిగాడు "తిరుమలయ్య

"అయ్యా నేను జమీందారు కీచకయ్య ఇంటిలో పనిచేసేవాడిని . ఆయనది చాలా పెద్ద కుటుంబం ఆయన కుటుంబ సభ్యులకు కంపెనీ చల్లని పానీయములు త్రాగే అలవాటుంది. గ్రామంలో దొరకనందువలన ప్రతి సోమవారం నేను ఉదయాన్నే పట్టణానికి వెళ్లి ఒక నెలరోజులకు రోజులకు సరిపడా చల్లని పానీయములు తెచ్చి వారింటి ఫ్రిడ్జ్ లో వుంచేవాడిని. మొన్నకీచకయ్య స్కూటర్ వెనుక వారికీ కావలసిన చల్లని పానీయములు తెస్తున్న సమయాన అనుకోకుండా జరిగిన ప్రమాదంలో చల్లని పానీయయములు నేల పాలైంది అని చెప్పినా వినకుండా ,నీవు కావాలనే కింద పోసావు అంటూ ధరకు రెండింతలు కట్టమని అంటున్నారు "అన్నాడు .

మరుసటి రోజు ఉదయం కీచకయ్యను పిలిపించాడు . దేవేంద్రుడు చెప్పినదే కీచకయ్య చెప్పాడు

" కీచకయ్యా నీవు వేసిన నిందలో ఎంతవరకు నిజం వున్నదో చెప్పగలవా ."అడిగాడు తిరుమలయ్య

" ఎక్కువ ధర కలిగిన ఆ కూల్ డ్రింక్ మా భవనంలో పనివారికి ఎవరికీ ఇవ్వలేదు .ఆ కోపంతో కావాలని కింద పడవేసి ప్రమాదం అని చెబుతున్నాడు ."అన్నాడుకీచకయ్య

"మీ ఇంటిలో మొత్తం ఎంతమందికి కూల్ డ్రింక్ తాగే అలవాటుంది

"తొమ్మిది మంది "అన్నాడు

ఆంతలో గ్యాస్ స్టవ్ ,పాత్ర తెప్పించి ,మంట వెలిగించి పాత్రలో కూల్డ్రింక్ పోసాడు .కొంత సమయం తరువాత తారు లాగా నల్లటి పదార్థం మిగిలింది .




" మీరు తాగే కూల్డ్రింక్ నందు అసలైన విషం ఇదే , ప్రభుత్వమే ఈ చల్లని పానీయం ఆరోగ్యానికి హానికరం అని చెప్పింది . అటువంటి ఆరోగ్యానికి హాని కలిగించే ఆ చల్లని పానీయం మీ భవనంలో తొమ్మిది మంది తాగకుండా ఉండేలా పొరపాటునో లేక కావాలనే కింద పడవేసినందుకు దేవేంద్రుడికి జరినామా విధించాలా లేక జరిగిందంతా మన మంచికే అని వదిలివేద్దామా కీచకయ్యా "


" జరిగిందంతా మన మంచికే అనుకొంటాను .ఇక మీదట మేమూ ఈ పాడు కూల్ డ్రింక్ త్రాగడం మానుకొంటాము –


ు"అన్నాడు కీచకయ్య


**(అయిపోయింది )**


**ఓట్ర ప్రకాష్ రావు,**
**09787446026**





# దేవుడి భార్య



## సరికొత్త సీరియల్

(గతవారం తరువాయి)

కేసును స్వీకరించింది కోర్టు. విచారణ సాగుతోంది, ఎన్ని రోజులో?, ఎన్ని నెలలో?, ఎన్ని సంవత్సరాల్లో?.

మీనాక్షి అధ్వర్యంలో హెూం ఫర్ దేవదాసి సంస్థ సభ్యులు మళ్ళీ ఉంతకల్లు గ్రామానికి చేరుకున్నారు. ధర్నా చేశారు, సభ నిర్వహించారు. నా తల్లిని చంపింది మంత్రి రవీంద్రనాథ్ రెడ్డే అని ప్రకటించింది మీనాక్షి.

నేను చంపినానని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎలాంటి శిక్ష వేసిన స్వీకరిస్తా అన్నాడు. కోర్టులపై అంతటి నమ్మకం, లంచగొండితనంపై అంతటి విశ్వాసం, అధికారం ఉంటే ఏమైనా చేయవచ్చని నమ్మకం, ఎవరూ ఏమీ చేసుకోలేరని కొవ్వు, బలుపు, అహంకారం, పొగరు.

ఉంతకల్లు గ్రామంలో ఉన్న దేవదాసీలను సంస్థలో చేర్చుకున్నారు. ఉంతకల్లు నుండి ఎంతమంది ఆడపిల్లలు మాయం అయ్యారో వివరాలు తెలుసుకొని మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

నడిపమ్మ హత్యను దృష్టిలో పెట్టుకొని మీనాక్షికి మరియు సంస్థ ముఖ్య సభ్యులైన అనసూయ, సీతవ్వకు కూడా రక్షణ ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తన తల్లిని హత్య చేయించిన మంత్రిని వెంటనే పదవి నుండి తొలగించాలని, మంత్రిపై విచారణ జరపాలని రాజధాని నగరంలో ధర్నా చేశారు. రెండు వేల మంది దేవదాసీలు, మూడు వేల మంది సంస్థ కార్యకర్తలు ధర్నాకు హాజరయ్యారు.

ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్రమైన వ్యతిరేకత రావడంతో మంత్రి గారి మీద కేసు నమోదు చేసి మంత్రి పదవి నుండి తొలగించారు. మంత్రిపై విచారణ జరిగింది.

నడిపమ్మ, సంస్థ ప్రధాన సభ్యులను మంత్రే హత్య చేయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కేసు ముందుకు వెళ్తే రాజకీయంగా తనకు మంచిది కాదని మీనాక్షి, అనసూయను పిలిపించాడు సదరు మంత్రి.

'కేసు వాపసు తీసుకుంటే కోటి రూపాయలు ఇస్తానని ఆశ చూపాడు.'

'నా తల్లి ప్రాణానికి, నా తల్లి వీరత్వానికి, నా తల్లి త్యాగానికి, నా తల్లి పోరాటానికి, నా తల్లి ఆశయానికి కోటి రూపాయలను వెల కడుతున్నావా? నీ లాంటివారిని ఎంతోమందిని ఎదిరించి అనుకున్న గమ్యానికి చేరుతోందనే సమయంలో నా తల్లిని మట్టుపెట్టావు. నీకు శిక్ష పడటం నేను చూడాలి.'

'నాకు శిక్ష పడుతుందనుకోవడం మీ భ్రమ, అమాయకత్వం, మూర త్వం'

'శిక్ష పడుతుందని తెలిసే.. బేరం ఆడటానికి మమ్మల్ని పిలిపించావు'

'రెండు కోట్లు ఇస్తాను'

'డబ్బుకు లొంగేదాన్ని కాదు'

'మూడు కోట్లు ఇస్తాను'

'డబ్బుతో నన్ను కొనలేవు'

'నాలుగు కోట్లు'

'అనవసరంగా నీ, నా సమయాన్ని వృధా చేయకు'

'పది కోట్లు ఇస్తాను'

'మొత్తం డబ్బులను 'హెూం ఫర్ దేవదాసి' సంస్థకు బదిలీ చేసిన తర్వాత కేసు వెనక్కి తీసుకుంటాను.' 'పక్కనే ఉన్న అనసూయ తప్పు చేస్తున్నావు మీనాక్షి అని హెచ్చరించింది.'

'నేను ఏం చేయాలో నాకు తెలుసు.'

'అనసూయ, సీతవ్వ అక్కడి నుండి వెళ్ళిపోయారు.'

'తన తల్లి ఆశయాన్ని తుంగలో తొక్కిన మీనాక్షిని సంస్థ అధ్యక్ష స్థానం నుండి తొలగించాలని సీతవ్వ కోపంగా, ఆవేశంగా అనసూయతో చెప్పింది.'

'తొందరపడకు'

'ఇలానే వదిలేస్తే సంస్థ నిధులను కూడా దోచుకుంటుంది.'

'ఆవేశపడకు' 'నీకు కూడా డబ్బు ఇస్తానని చెప్పిందా?'

'ఎంత మాట అన్నావు సీతవ్వ? డబ్బు కోసమే అయితే ఇంతవరకు ఎందుకు వస్తాను? దేవదాసీగా ఉన్నప్పుడే మిమ్మల్ని వదిలి నా దారి నేను చూసుకునే దాన్ని. మీనాక్షితో మాట్లాడుదాము.'

'మన ముందే డబ్బుకు లొంగిపోయిన దానితో ఏం మాట్లాడుదాము?.'

'అనసూయ, సీతవ్వ హెూంకి చేరుకున్నారు.'

'ఆ వెనుకే మీనాక్షి కూడా హెూంకి చేరుకుంది.'

'నీ తల్లి ప్రాణాన్ని, ఆశయాన్ని పది కోట్లకు అమ్మినావా?'

'భయంకర మౌనం'

'నిన్ను నమ్మి.. అధ్యక్ష స్థానంలో పెడితే ఇదా చేసేది?'

'మనసును ధ్వంసం చేసే మౌనం'

'నువ్వు ఇలాంటి దానివి అనుకోలేదు'

'సమాధి మౌనం'

'మాట పడిపోయిందా?'

'మౌనం మాటగా మారే దశలో మీనాక్షి'

"తన నిర్ణయం, తన ఆలోచన, తన నడక, తన తెగింపు, తన కసి, తన విధానం, తన గమనం సరిగా నడుస్తున్నాయా?."

"మీనాక్షి నోటి నుండి మాట పెగిలింది, విడిగింది, పరిమళించింది, మ్రోగింది, వెలిగింది"

'నా తల్లిని చంపించినవాడిని నేనెందుకు వదులుతాను? వాడికి శిక్ష పడే వరకు వదిలే ప్రసక్తే లేదు. సంస్థ ఎకౌంటులో డబ్బు వేయడంతో వాడే నేరుగా హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లే. కేసు వాపసు చేసుకోడానికి డబ్బు వేశాడని కోర్టుకు చెప్పుదాము. లేదు నేను పంపలేదంటే ఆ డబ్బు మన హెూంకి పనికొస్తుంది. పంపానని ఒప్పుకుంటే వాడికి శిక్ష పడుతుంది. డబ్బు పంపినట్లు పోలీసుల విచారణలో తప్పకుండా తెలుస్తుంది.'

'మీనాక్షి ఉపాయానికి అనసూయ, సీతవ్వ ఆశ్చర్యపోయారు. తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమించమని అడిగారు.'

'మీరు నాకు తల్లుల లాంటి వారు. నాకు తల్లి లేని లోటును మీరిద్దరూ తీరుస్తున్నారు. మనమంతా కలిసి అమ్మ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని వెక్కి వెక్కి ఏడ్చింది.'

'మీనాక్షిని అనసూయ తన గుండెలకు హత్తుకుంది. సీతవ్వ మీనాక్షి తల నిమిరింది.'

'కోర్టులో వాదనలు జరిగాయి. డబ్బు ఎందుకు వేశావని జడ్జ్ గారు అడిగారు?'

'చాలా రోజుల క్రితం సంస్థకు నేను ఇచ్చిన డొనేషన్ అన్నాడు.'

'అన్ని కోట్ల రూపాయలు ఒకే సంస్థకు ఇవ్వడానికి గల కారణం ఏమిటో దర్యాప్తు చేయాలనీ, దానం చసిన డబ్బు అవినీతి డబ్బో, కాదో విచారణ చేయాలనీ పోలీసులను ఆదేశించారు జడ్జ్ గారు.'

మూడు నెలల తర్వాత అమ్మాయిల అక్రమ రవాణా నిజమేనని తేలింది, అవినీతి చేసి డబ్బును కూడా చాలా సంపాదించాడని మంత్రిపై నేరం రుజువైంది. 14 సంవత్సరాల జైలు శిక్ష పడింది. మంత్రి ఆస్తులను జప్తు చేసినారు. వెంకటరెడ్డికి 7 సంవత్సరాల శిక్ష పడింది.

దాదాపుగా 2000 మంది అమ్మాయిలను అక్రమ రవాణా చేసినట్లు తెలిసింది. వారి వివరాలు తెలుసుకొని దాదాపుగా 1200 మందిని కాపాడింది రాష్ట్ర ప్రభుత్వం. వేశ్యలుగా ఉన్న వారికి ఉపాధి కల్పించింది, చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికి బ్యాంకుల నుండి లోన్స్ ఇప్పించింది.

అమ్మాయిలను కాపాడటానికి, దేవదాసి దురాచారం రూపుమాపడానికి తన ప్రాణాన్ని వదిలిన నడిపమ్మకు భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు, సీతవ్వ, అనసూయ, లచ్చుమ్మ, రామక్కకు పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.

అవార్డు తీసుకోడానికి మీనాక్షి, అనసూయ, సీతవ్వ ఢిల్లీకి వెళ్లారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అవార్డును అందుకున్నారు. మీనాక్షికి కన్నీళ్లు ఆగలేదు, తన తల్లికి దగ్గాల్సిన గౌరవం, తన తల్లి కష్టం, తన తల్లి ఆశయం, తన తల్లి పిడికిలి, తన తల్లి చేసిన తెగింపు గుర్తు వచ్చాయి. నడిపమ్మను తలుచుకొని గౌరవంగా, గర్వంగా, దేవదాసీగా కాకుండా స్వతంత్ర మహిళగా తనను తాను తలుచుకొని సంతోషపడింది.

"అవార్డు తీసుకున్న తర్వాత మీడియా సమావేశానికి హాజరయ్యింది మీనాక్షి బృందం."

'భ్రూణ హత్యలు, బాల్యంలో లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, మహిళలకు దేవాలయ నిషేధం, సతీ సహగమనం, స్త్రీ సామాజిక నిర్బంధం, స్త్రీ పురుష అసమానతలు, కన్యాశుల్కం, వరకట్నం, సంఘ బహిష్కరణ, వెలివేత, స్త్రీల వెట్టి చాకిరి, సంస్కృతీ సంప్రదాయం పేరుతో స్త్రీలపై దాడులు, సామూహిక అత్యాచారాలు, నగ్న నృత్యాలు, వేశ్యలుగా మార్చడం, శారీర కంగా, ఆర్థికంగా, మానసికంగా స్త్రీలను దోచుకోవడం, గుడి, బడి, వీధి, వాడ, గ్రామం, పట్టణం, నగరం అనే తేడా లేకుండా స్త్రీలపై అత్యాచారాలు, వివక్ష, చిన్నచూపు, వంటగది బానిస, శృంగార వస్తువు, స్త్రీలను అమ్మడం, స్త్రీలను అలంకార వస్తువుగా మార్చడం, సుఖాన్ని ఇచ్చే యంత్రంగా భావిం చడం, వివాహ వ్యవస్థ, కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థలో అనేక రకాలుగా అణగ తొక్కడం, భర్త చనిపోయిన స్త్రీలపై అభియోగాలు, అపనిందలు, వితంతువుగా మార్చడం, ఇష్టంలేని వివాహాలు చేయడం, అక్రమ సంబంధాలు అంటగట్ట డం, పురుషుడితో సమానంగా గౌరవించకపోవడం, స్త్రీలను ద్వితీయ శ్రేణి పౌరురాలిగా చూడటం, పురుషుడికి మహిళను దాసిగా భావించడం, లింగ వివక్ష, అన్ని మతాలు, పురాణాలు, నీతులు, కట్టుబాట్లు స్త్రీ స్వేచ్ఛను నిరాకరిం చి, వారికి సంకెళ్ళు వేసేవిగా ఉ ంటడం, గర్భిణి మహిళ యొక్క శవాన్ని చింతచెట్టుకు కట్టేయడం, కప్పతో, కుక్కతో, చెట్లతో బాలికలకు వివా హాలు చేయడం, వితంతువులకు వివాహాలు చేయకపోవడం, దిగువ కులాలు గా పిలవబడుతున్న స్త్రీలపై అరాచకాలు, అంటరానితనం, యాసిడ్ దాడులు, ప్రేమ వేధింపులు, నమ్మించి మోసం చేయడం, అత్తింటి సాధింపు, పుట్టింటి వారు స్త్రీలను మైనస్ అనే భావనతో చూడటడం, అన్నా, తమ్ముడు, తండ్రి, మామ, మరిది ఇలా ప్రతి ఒక్కరితో శారీరక వేధింపులకు గురి కావడం, ఉద్యోగ స్థలాల్లో వేధింపులు, బాడీ షేమింగ్ చేయడం, వెక్కిరించడం, గేలి చేయడం, అవహేళన పరచడం, పిల్లలు లేని గొడ్డు అని పిలవడం, వేషధారణ విషయంలో ఆంక్షలు, అడ్డుగీతలు, నెలసరి సమయంలో బహిష్కరించడం, ఇష్టం లేకపోయినా భర్తకు సుఖాన్ని ఇవాల్సి రావడం, ఎలా ఉన్నా, ఎక్కడ ఉన్నా భర్త అడగగానే తన పక్కలో పండటం, రాజులు, దొరలు, దుండగులు, రాజకీయ నాయకులకు వ్యభిచారులుగా ఉ ండాల్సి రావడం, ఆడపిల్లలను చెత్త కుప్పల్లో పడేయడం, భోగం వీధులు, భోగం డ్యాన్సులు, అనేక రంగాల్లో స్త్రీలకు అవకాశాలు ఇస్తామని చెప్పి శారీరకంగా వాడుకోవడం, సినిమాల్లో స్త్రీలను నగ్నంగా చూపడం, సాహిత్యంలో స్త్రీలను దారుణంగా వర్ణించడం, దిగజారుడు మాటలు మాట్లాడటం, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, పరదా, లాంటి అనేక సమస్యల్లో, దాడుల్లో దేవదాసి అనే సంప్రదాయాన్ని దళిత, మైనారిటీ మహిళలపై రుద్ది వారిని ఊరుమ్మడి ఆస్తిగా చేసి శారీరకంగా వాడుకోవడానికి కొందరు అగ్ర కులాల వారు ప్రవేశపెట్టిన భయంకరమైన, దారుణమైన, అన్యాయమైన, అరాచకమైన, అక్రమమైన ఆచారం దేవదాసి.

నేటికీ మహిళలను దేవదాసీలుగా మారుస్తున్నారు. భారతదేశంలో కొన్ని వేల మంది దేవదాసీలు ఉన్నారు. ప్రతి రోజూ వందల మందిని దేవదాసీలుగా చేస్తున్నారు. ఈ దుర్మార్గమైన ఆచారం, సంప్రదాయాన్ని ప్రపంచం నుండి తరిమి కొట్టాలి. అలా చేయాలంటే ప్రజల్లో చైతన్యం రావాలి. స్త్రీలను పురుషులతో సమానంగా తల్లిదండ్రులు చదివించాలి.

వరకట్నాన్ని సంపూర్ణంగా నిషేధం చేయాలి. వరకట్నం తీసుకుంటే వెంటనే శిక్షలు అమలు అవ్వాలి. స్త్రీల ఆలోచనా విధానంలో మార్పు రావాలి. మన అమ్మ, అమ్మమ్మ లాగే ఉంటే నేటి సమాజంలో బతకడం కష్టం. సమాజానికి తగిన విధంగా మన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని మనల్ని మనం నమ్మాలి. ఆర్థిక సాధికారత సాధించాలి, భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆలోచించాలి, మనకు ఏం కావాలో మనమే తెలుసుకోవాలి, దాని కోసం శ్రమ చేయాలి.

దేవుడు, భక్తి, మడి, సంప్రదాయం, ఆచారం, సంస్కృతీ పేరుతో వెనకడుగు వేయడం సరైన విధానం కాదు. మనం ఎంచుకున్న రంగంలో విజయం సాధించడానికి ఏది అడ్డు వచ్చినా దాన్ని అధిగమించి ముందుకు సాగాలి.

పౌర హక్కులు, మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు, భార్య హక్కులు, సామాజిక హక్కులు, ఆర్థిక హక్కులు, శారీరక హక్కులు ఇలా అనేక విషయాల గురించి అవగాహనతో ఉండాలి. తమ హక్కుల కోసం పోరాటం చేయాలి, ఎదిరించాలి.

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, భర్త, సమాజం, ప్రభుత్వాలు స్త్రీలను అన్ని రంగాల్లోకి వెళ్ళేలా ప్రోత్సహించాలి. భార్యగా, తల్లిగా, చెల్లిగా, అక్కగా మాత్రమే కాకుండా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఉన్నత పదవుల్లో ఉండి దేశాన్ని ముందుకు నడపడంలో తమ వంతు కృషి చేసేలా సహకరించాలి. మహిళలను కేవలం వంటిటి కుందేళ్ళుగా చూడటం మానాలి.

నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉంటే క్షమించాలని కోరుతూ ఈ అవార్డు మేము చేస్తున్న పోరాటానికి మంచి ప్రోత్సాహకమని భావిస్తూ కేవలం దేవదాసీలకు మాత్రమే కాకుండా అనేక రకాలుగా వేధింపబడుతున్న, వెనకబడుతున్న మహిళలకు అండగా ఉండటానికి ప్రయత్నం చేస్తామని చెప్పింది మీనాక్షి. మొదటి నుండి తమ ఊళ్ళో దేవదాసి విధానాన్ని ఎలా ఎదిరించింది, చేసిన హత్యల గురించి, జైలు జీవితం గురించి, నడిపమ్మ హత్య గురించి, వారు చేసిన ప్రయాణంలో ఎదురైన సంఘటనల గురించి విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు సీతవ్వ, అనసూయ.

మరుసటి రోజు నడిపమ్మ, మీనాక్షి, సీతవ్వ, అనసూయ గురించి పత్రికల్లో వచ్చాయి. 'హెూం ఫర్ దేవదాసి' సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో నగదును అందించాయి. దేవదాసి విధానాన్ని రూపుమాపడానికి మాత్రమే కాకుండా అనాథ మహిళలకు, అనాథ ఆడ పిల్లలకు ఆశ్రమాలు కట్టించడం, స్కూల్స్ కట్టించడం లాంటి సామాజిక సేవలు విస్తృతంగా చేశారు.

రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలో ఒక పెద్ద సంస్థగా, శక్తిగా మారి మహిళలకు ఎక్కడ అన్యాయం జరుగుతోందంటే అక్కడికి వెళ్ళడం, వాళ్ల తరపున పోరాడటం, వాళ్లకు అవసరమైన సదుపాయాలు అందించడం చేశారు.

నడిపమ్మ వేసిన 'హెూం ఫర్ దేవదాసి' అనే బీజం మొక్కగా, చెట్టుగా, వృక్షంగా, మహా వృక్షంగా మారి ఎందరికో నీడను ఇస్తోంది. నడిపమ్మ ఆశయం అనేక ఉక్కు పిడికిళ్లుగా మారి పోరు బాట పట్టాయి.

"నేను అతని భార్యను అని కాకుండా అతను నా భర్త అనే స్థాయికి స్త్రీలు ఎదగాలని, సమాజం కూడా అలాంటి చూపుతోనే చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను."

"సమస్తాన్ని మోస్తున్న స్త్రీ జాతికి ఈ నవలను అంకితం ఇస్తున్నాను."

**శుభం**



రచన : జానీ తక్కెడసిలా
7259511956

# డబ్బు విషయాల గురించి పిల్లలతో మాట్లాడటం కీలకమైనది



"పిల్లలు పెద్దవాళ్ళు అయ్యేకొద్దీ, వాళ్ళు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం ముఖ్యం. అలాగే, మీరు కేవలం ఒక్కసారి కాకుండా, ప్రతిరోజు మీ పిల్లలతో డబ్బు గురించి మాట్లాడాడం కూడా ముఖ్యమైనది. డబ్బు మరియు ఆర్థిక విషయాల గురించి ప్రాథమిక పరిజ్ఞానము పిల్లలకు ఆవశ్యకము ."

ఈనాటి డిజిటల్ కాలములో, తల్లిదండ్రులు తమ పిల్లలతో ఆర్థికపరమైన సంభాషణ చేయడం అత్యవసరం. పిల్లలు బడ్జెటింగ్, పెట్టుబడిపెట్టడం, రిటర్న్స్ మరియు పొదుపు వంటి ప్రాథమిక అంశాలను అర్థం చేసుకుంటారని తల్లిదండ్రులు నిర్ధారించుకోవాలి. మన పిల్లలు పెరిగే సమయములో, ఈ పదాలు వారికి ఎంతో సహాయకారిగా ఉంటాయి.

డబ్బు పట్ల పిల్లల ధోరణులు మరియు విలువలు వారి తల్లిదండ్రులు ఏ విధంగా ఖర్చు చేస్తారు, అప్పుతీసుకుంటారు, పొదుపుచేస్తారు, పంచుకుంటారు, పెట్టుబడిపెడతారు మరియు డబ్బుతో వారిని వారు ఎలా రక్షించుకుంటారు అనే అంశాల ద్వారా ప్రభావితం అవుతాయి, వాటిని వారు గుర్తించినా లేకపోయినా కూడా. అయితే, ఎక్కువమంది తల్లిదండ్రులు ఈ చర్చల గురించి సిగ్గుపడతారు మరియు భయపడతారు. కుటుంబ ఆదాయాన్ని ఏ విధంగా ఉపయోగించాలి అనే చర్చలలో పిల్లలు పాల్గొనే చేయడము ద్వారా డబ్బు గురించి పిల్లలు అర్థంచేసుకోవడములో తాము సహాయం చేయగలరని తల్లిదండ్రులు గుర్తించాలి. పెద్దలుగా మనం ఏ విధంగా డబ్బుతో ప్రవర్తిస్తామో ఆ విధంగానే పిల్లలు కూడా వారి ప్రవర్తనను అలవరచుకుంటారు కాబట్టి డబ్బు గురించి మనం ఎలా గమనించాలి మరియు నేర్చుకోవాలి అనేది అధ్యయనాలు తెలిపాయి. తల్లిదండ్రులు ఈ విధంగా కేవలం డబ్బు ఖర్చు చేయడమే కాకుండా, ఆ డబ్బు మన జీవితములో పోషించే అన్ని పాత్రలను ప్రదర్శించాలి, ఉదా- పొదుపు చేయడం, పంచుకోవడం మరియు పెట్టుబడిపెట్టడం. పిల్లలు డబ్బు యొక్క అన్ని అంశాలను అనుభవించేలా చేయడం వలన పిల్లలు సొంతంగా డబ్బు సంపాదించే సమయం వచ్చినప్పుడు వారికి ఒక మంచి అవగాహన ఉంటుంది.

అలాగే, అయిదు సంవత్సరాల వయసు వచ్చేనాటికి, పిల్లలు పొదుపు చేయడానికి 'అభివృద్ధి పరంగా సమర్థులు' అవుతారు. వారికి ఈ అలవాటు ప్రారంభించుటకు ఒక పిగ్గి బ్యాంక్ లేదా సేవింగ్స్ ఖాతా చాలా అద్భుతమైన మార్గాలు. మీ బిడ్డ ఆర్థిక ప్రణాళిక కొరకు ఆసక్తిని పెంచుకునే అవకాశం ఉంటుంది, ఇది పెద్దవారైన తరువాత కూడా నిలిచి ఉంటుంది. ఇదే అధ్యయనము ప్రకారము, సేవింగ్స్ ఖాతాతో పెద్దవాళ్ళైన పిల్లలు ఎక్కువ సేవింగ్స్ చేసుకున్నారు మరియు పెద్దలుగా ఆస్తుల యొక్క భిన్నమైన పోర్ట్ఫోలియో కలిగి ఉన్నారు.

కుటుంబ ఆర్థిక విషయాల గురించి చర్చించడం మరియు చిన్న వయసు నుంచే ప్రతి ఒక్కరిని ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెటింగ్ లో నిమగ్నం చేయడం ఒక నిషిద్ధ విషయం ఏమి కాదు, ఎందుకంటే ఇది మంచి ఆర్థిక అవగాహనను పెంచుతుంది. కుటుంబ వ్యాపారాలలో మీ పిల్లలు పాల్గొనేలా చేయడం లేదా వారిని పార్ట్-టైం ఉద్యోగాలు చేయటానికి ప్రోత్సహించడం ద్వారా వారు నిజమైన జీవన వ్యయాలను మరియు ప్రతి నెల ఒక కుటుంబముగా మీకు ఉండే ఖర్చులను అర్థంచేసుకోవడములో సహాయపడుతుంది.

**(రచయిత ఎడెల్విస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్ వద్ద చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్- అనూప్ సేథ్)**

# బాదంతో వ్యాయామం తర్వాత కండరాల పునరుద్ధరణ



బాదంపప్పులు తినడం వల్ల వ్యాయామం రికవరీ సమయంలో కండరాల నొప్పులు తగ్గాయని, ఇది వర్టికల్ జంప్ ఛాలెంజ్‌లో మెరుగైన కండరాల పనితీరుకు తోడ్పడుతుందని నూతన అధ్యయనం కనుగొంది. వ్యాయామం తర్వాత కండరాల పునరుద్ధరణను బాదం ఎలా ప్రభావితం చేస్తుందో తెలిపే గత అధ్యయనాన్ని ఈ ఫలితాలు విస్తరిస్తాయి.

ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఈ నూతన అధ్యయనానికి ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా తోడ్పాటు అందించింది. 25 మంది స్వల్పంగా అధిక బరువు ఉన్న మధ్య వయస్కులైన పురుషులు మరియు మహిళలు మొత్తం ఎనిమిది వారాల పాటు రోజూ 57%గ్రా% (రెండు ఔన్సులు) బాదములను తిన్న తరువాత 30 నిమిషాల డౌన్‌హిల్ ట్రెడ్‌మిల్ చేసిన తరువాత పరీక్షను నిర్వహించారు. బాదం కండరాల పునరుద్ధరణను ఎలా ప్రభావితం చేస్తుందో చూడటానికి కండరాల దెబ్బతినడానికి ట్రెడ్‌మిల్ పరీక్ష రూపొందించబడింది. పరిశోధకులు అధ్యయనంలో పాల్గొన్న వారి కండరాల పనితీరును కొలిచారు,బీ దానితో పాటుగా ఎనిమిది వారాల బాదం అల్పాహారం తర్వాత కార్డియోమెటబాలిక్ ఆరోగ్యం, శరీర కూర్పు మరియు మానసిక స్థితి, ఆకలి మరియు శ్రేయస్సు యొక్క మానసిక-సామాజిక అంచనాలను కూడా కొలిచారు.

ఫలితాలు: మొత్తంమీద 72 గంటల వ్యాయామం రికవరీ పీరియడ్‌లో వర్టికల్ జంప్ ఛాలెంజ్ చేసే వారు బాదంపప్పులను తింటే దాదాపు 25 శాతం కండరాల నొప్పి తగ్గిందని వెల్లడించారు. కార్డియోమెటబోలిక్ ఆరోగ్యం, కండరాల నష్టం/వాపు, మానసిక స్థితి లేదా బాదం సమూహం లేదా నియంత్రణ సమూహం కోసం ఆకలి యొక్క కొలతలలో ముఖ్యమైన తేడాలు ఏవీ గమనించబడలేదు.

ఈ అధ్యయనం యొక్క పరిమితి ఏమిటంటే ఫలితాలు ఇతర జనాభా మరియు ఆరోగ్య లక్షణాలతో ఉన్న జనాభాకు సాధారణీకరించబడవు. "అప్పుడప్పుడు వ్యాయామం చేసేవారికి కఠినమైన వ్యాయామం తర్వాత ఫిట్‌నెస్ రికవరీకి సహాయపడటానికి ఆహారంగా బాదంపప్పులను సిఫార్సు చేయవచ్చని మా అధ్యయనం సూచిస్తుంది" అని లండన్‌లోని కింగ్స్ కాలేజీలో వ్యాయామ జీవక్రియ మరియు పోషకాహారంలో సీనియర్ లెక్చరర్ డాక్టర్ ఆలివర్ సి.విటార్డ్ అన్నారు. "బాదంలో ప్రొటీన్లు, మంచి కొవ్వులు మరియు యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ ఇతో సహా సహజంగా పోషకాలు ఉంటాయి. వాటిని ఫిట్‌నెస్‌కి అనువైన ఆహారంగా పరిగణించవచ్చు." అని అన్నారు.

"వ్యాయామ దినచర్యకు కట్టుబడి ఉండటం అంత సులభం కాదు, కాబట్టి ప్రజలు శారీరకంగా చురుకుగా ఉండటానికి సహాయపడే ఆహార వ్యూహాలను కనుగొనడం ప్రజారోగ్యానికి ముఖ్యమైనది" అని విటార్డ్ చెప్పారు.

ఒక ఔన్సు (28 (గ్రా) బాదంపప్పు 76 %ఎవ్ర% మెగ్నీషియం (20% %ఊు%), 7.3 ఎవ్ర% విటమిన్ %జు (50% ఊు%), మరియు 210 %ఎవ్ర% పొటాషియం (4% %ఊు%)తో సహా 6%గ్ర% ప్రోటీన్, 4 %గ్ర% ఫైబర్ మరియు 15 ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.

రితికా సమద్దర్, రీజినల్ హెడ్-డైటీటిక్స్ , మాక్స్ హెల్త్‌కేర్ - ఢిల్లీ మాట్లాడుతూ , "సంవత్సరాలుగా, నేను నా రోగులకు ప్రతి రోజూ బాదంపప్పును తినాలని సిఫార్సు చేస్తున్నాను. విటార్డ్ అధ్యయనం యొక్క ఫలితాలు, ప్రతిరోజూ బాదంపప్పును తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు తగ్గుతాయి మరియు కండరాల పనితీరును మెరుగుపరుస్తుందని వెల్లడించింది. ఇది డైటీషియన్‌గా నన్ను ఉత్తేజపరిచింది. కొత్త శిక్షణ నియమాలకు కట్టుబడి వ్యాయామం చేయడం అలవాటు లేని వారిని ప్రోత్సహించడానికి బాదం ఏ విధముగా తోడ్పడుతుందో కూడా ఈ అధ్యయనం వెల్లడిస్తుంది. మొత్తంమీద, డైటీషియన్‌గా, బాదంపప్పును ఆహారంలో చేర్చుకోవాలని నేను గట్టిగా సిఫార్సు చేస్తున్నాను,.." అని అన్నారు.


డాక్టర్ రోహిణి పాటిల్,ఎంబిబిఎస్ %ఁ% పోషకాహార నిపుణులు మాట్లాడుతూ, " ఈ తాజా అధ్యయనం కండరాల పునరుద్ధరణ మరియు పనితీరులో బాదం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. బాదంపప్పును తీసుకునేవారిలో కండరాల నొప్పులు గణనీయంగా తగ్గడం, వ్యాయామం తర్వాత కోలుకునే వారి సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది, చివరికి మెరుగైన కండరాల పనితీరుకు దారి తీస్తుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం బాదం పప్పులను మీ ఆహారంలో చేర్చుకోవాలని నేను బాగా సిఫార్సు చేస్తున్నాను.." అని అన్నారు.

ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చిన తాజా అధ్యయనం ప్రకారం, ఎనిమిది వారాల పాటు బాదంపప్పులను తినడం వల్ల కండరాలను దెబ్బతీసే వ్యాయామం నుండి కోలుకునేటప్పుడు కండరాల నొప్పులు తగ్గుతాయి, ఫలితంగా కండరాల క్రియాత్మక సామర్థ్యం బాగా మెరుగవుతుందని ఈ అధ్యయనం సూచిస్తుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పాకిస్తాన్ యాచకులు సౌదీకి

## రెండు లక్షల ఖర్చుతో ఉమ్రా వీసా



భారత్ సరిహద్దు దేశం పాకిస్తాన్‌లో ఆకలి కేకలు ఆదేశం హద్దులు దాటుతున్నాయి. పాక్‌లోని పౌరులు ఆకలిని తట్టుకోలేక సమీప పొరుగు దేశాలవైపు పరుగులు పెడుతున్నారు. ఈక్రమంలో తాము చేస్తున్నది సక్రమమా..? అక్రమమా అనే విచక్షణను పూర్తిగా మర్చిపోతున్నారు. ఒకానొక దశలో తమ దేశం పరువు పోతున్నా తమకేమీ పట్టదన్నట్లుగా వ్యవహరించారు. పాలకులు తమ గోడు పట్టించుకోని పరిస్థితుల్లో... యావత్ కుటుంబం ఆకలితో చావును కౌగిలించుకోలేక దేవుడు పేరుతో ఆధ్యాత్మిక యాత్రలు చేసి, అక్కడే ఉండిపోయి భిక్షాటనతో తమ కుటుంబాలను పోషించుకోవడం తప్ప మరే ఇతర మార్గం కనిపించడం లేదని పాక్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్‌లో ఇంతటి ఆకలి కారణాలను నిశితంగా పరిశీలిస్తే... గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులతో పాటు ఇతర ఆహార రంగాలలో ధరల పెరుగుదలతో మధ్య ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో పాకిస్తాన్ కనీవినీ రీతిలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఇప్పుడు ఎదుర్కొంటోంది. తాజాగా కొత్త ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో పాక్‌లో ఈ ఆకలి కేకలు దేశ సరిహద్దులు దాటవని ఆశిద్దాం...!

**సౌదీ అరేబియాకు యాత్రికుల వేషధారణలో వెళ్లేందుకు ప్రయత్నించిన 24 మంది పాకిస్థానీ యాచకులు పాక్‌లోని ముల్తాన్ విమానాశ్రయంలో అరెస్టు అయ్యారు. సౌదీకి వెళ్లే విమానాల నుండి మొత్తం 32 మంది వ్యక్తులను పంపడం సర్వసాధారణమయ్యింది. ఇలాంటి సంఘటనలు పదేపదే జరగుతుండటంతో సౌదీ అరేబియా అలర్ట్ అయ్యింది. మారువేషంలో ఉన్న మరో 16 మంది పాకిస్తానీ యాచకులు సౌదీ అరేబియాకు వెళ్లే విమానం నుండి ఆఫ్‌లోడ్ చేసి, గల్ఫ్ రాజ్యానికి వెళ్లడానికి ప్రయత్నించినందుకు అరెస్టు చేశారు. కొద్ది నెలల క్రితం పంజాబ్ ప్రావిన్స్‌లోని ముల్తాన్‌లో సౌదీకి వెళ్లే విమానం నుండి యాచకులను దించివేసింది. వీరిలో ఒక చిన్నారి, 11 మంది మహిళలతో పాటు నలుగురు పురుషులతో సహా 16 మంది వ్యక్తులతో కూడిన బృందం ఉమ్రా వీసాపై ప్రయాణిస్తున్నది. ఉమ్రా అనేది మక్కాకు ఇస్లామిక్ తీర్థయాత్ర, ఇది సంవత్సరంలో ఏ సమయంలోనైనా చేయవచ్చు. ఉమ్రా వీసాల గడువు ముగియడంతో వారు పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లాల్సి ఉంది. కానీ పలు సందర్భాలలో చాలా మంది సౌదీ అరేబియాలోనే భిక్షాటన చేస్తూ ఉండిపోతుండటంతో అధికారులు ఆరా తీస్తున్నారు.**

గత ఏడాది అక్టోబరు 5న ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళల బ్యాచ్ ప్రముఖ ముస్లిం ప్రార్థనా స్థలాలను సందర్శించే యాత్ర (ఉమ్రా) పేరుతో సౌదీ అరేబియాకు వెళ్లేందుకు సిద్ధమైయ్యారు. వీరంతా లాహోర్ లోని అల్లామా ఇక్బాల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అయితే వీరి కదలికలు, ప్రవర్తనపై పాక్ ఇమిగ్రేషన్ అధికారులకు అనుమానం రావడంతో పూర్తిస్తాయిలో విచారించారు. దాంతో అసలు విషయం బయటపడింది. వీరంతా సౌదీ అరేబియాలో భిక్షాటన కోసం బయల్దేరినట్లు తేలింది. పాక్ పంజాబ్‌లోని కసూర్ జిల్లాకు చెందిన ఈ 'ఆర్గనైజ్డ్ బెగ్గర్స్ టీమ్'లో నస్రీన్ బీబీ, ఆమె సోదరుడు ఆరిఫ్, వీరి బంధువులు అస్లాం, పర్వీన్‌లు ఉన్నారు. అధికారుల విచారణలో ఉమ్రాకు వెళ్తున్నామని చెబుతున్న నస్రీన్ బీబీ ఇప్పటికే 16 పర్యాయాలు సౌదీలో భిక్షాటనకు వెళ్లినట్లు తేలింది. కేవలం సౌదీ అరేబియానే కాదు. ఇరాన్, ఇరాక్ దేశాల్లోనూ భిక్షాటన వృత్తిని కొనసాగించారు. మరోవైపు పర్వీన్ కూడా తొమ్మిదిసార్లు వెళ్లారు ముస్లీం దేశాల్లో పర్యటించారు. అస్లాం, ఆరిఫ్‌లు మాత్రం ఇప్పటికే ఇరాన్, ఇరాక్ దేశాల్లో చాలా సార్లు పర్యటించి భిక్షాటన చేసి... ఇప్పుడు తొలిసారిగా సౌదీ అరేబియా వెళ్లేందుకు ప్రయత్నించి ఇమిగ్రేషన్ అధికారులకు చేతికి చిక్కారు. ఇక ఇప్పుడు కథ అడ్డం తిరిగింది. వీరందరినీ విమానం ఎక్కకుండా అధికారులు అడ్డుకున్నారు.



అంతేకాదు 'ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ యాక్ట్-2018' కింద కేసు నమోదు చేసి, పూర్తి వివరాలు రాబట్టేందుకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం ప్రాథమిక విచారణ నివేదిక (ఎఫ్ఐఆర్)లో వీరు నలుగురూ ఉమ్రా పేరుతో అక్కడ భిక్షాటన చేసేందుకు సౌదీ అరేబియాకు వెళ్తున్నారని పోలీసులు పేర్కొన్నారు.

వీరిని సౌదీకి పంపించేందుకు ఒక ఏజెంట్ కూడా ఉన్నట్లు ఇమిగ్రేషన్, పోలీసు అధికారులు గుర్తించారు. వీరి ఏజెంట్ జహన్‌జెబ్‌కు ఈ నలుగురూ మొబైల్‌లో పంపిన మెసేజ్‌లు, కాల్స్ డేటాను అధికారులు సేకరించారు. వీరి మొబైల్స్‌ను ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించారు. నస్రీన్ బీబీ, పర్వీన్‌లను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. మహమ్మద్ అస్లాం, ఆరిఫ్‌లను విచారించేందుకు పోలీసు కస్టడీకి అప్పగించారు. 2023 అక్టోబరు 9న స్థానిక న్యాయస్థానంలో నస్రీన్ బీబీని కోర్టులో హాజరుపరిచారు. ఆ సమయంలో ఆమె మాట్లాడారు. "మమ్మల్ని అరెస్టు చేయడంతో ఈ సమస్య పరిష్కారం అవుతుందా? పాకిస్తాన్‌లోని ప్రజలు ఆకలితో చచ్చిపోతున్నారు. సౌదీ అరేబియాకి వెళ్లి బతుకుతెరువు కోసం అడుక్కోవడంలో తప్పేముంది?" అంటూ ఈ సమాజానికి ఒక ప్రశ్న సంధించారు.

### ఆకలితో పాకిస్తాన్ పరువు పోతోందా..?

సొంత ఊర్లో ఆకలితో చావును కొనితెచ్చుకునే కంటే... పొరుగుదేశాల్లో భిక్షాటన చేసుకొని మా కుటుంబాలను పోషించుకోవడంలో తప్పేంటని నస్రీన్ బీబీ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మాలాంటి వారిని అరెస్టు చేసి, భిక్షాటనకు వెళ్లేవారిని అడ్డుకోవడం ఎక్కువ కాలం సాధ్యపడదని నస్రీన్ బీబీ అన్నారు. "మా లాంటి పేదవారిని తేలిగ్గానే పట్టుకుంటారు. కానీ, దీన్ని నడిపించే శక్తిమంతమైన వారిని పట్టుకోగలరా?" అని ఆమె నిలదీశారు. ఇలా అడుక్కోవడానికి వేరే దేశానికి వెళ్లడంతో పాకిస్తాన్‌కు చెడ్డపేరు వస్తుంది కదా..? అని అడిగితే "ఎందుకు వస్తుంది..?" అంటూ ఎదురు ప్రశ్న వేశారు నస్రీన్.

(మిగతా 8వ పేజీలో)

(7వ పేజీ తరువాయి)

ఇటీవల పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి జుల్ఫికర్ హైదర్.. సెనేట్ స్థాయీ సంఘానికి సమర్పించిన సమాచారంలోనూ పొరుగుదేశాల్లో అరెస్టు అవుతున్న యాచకుల్లో 90 శాతం మంది పాకిస్తాన్‌కు చెందినవారేనని ఉంటున్నారని పేర్కొనడం గమనార్హం.ఈ అంశంపై అంతర్జాతీయ మీడియా సంస్థలు చేపట్టిన పరిశోధనలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. యాచకులను కొందరు ఏజెంట్లు పశ్చిమాసియా దేశాలకు ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్‌లకు పంపిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. భిక్షాటనలో వచ్చే డబ్బులో ఆ ఏజెంట్లకు కూడా వాటా చెల్లించాల్సి ఉంటుంది. అయితే, తాజాగా ఈ విషయంపై పాకిస్తాన్‌కు సౌదీ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. కేంద్ర హోం శాఖ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరింది. దీనిలో భాగంగానే ప్రస్తుతం నస్రీన్ బీబీ, ఆమె కుటుంబం అరెస్టు అయింది. పాకిస్తాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎఫ్ఐఏ) తాజా డేటా ప్రకారం, ముల్తాన్, సియాల్ కోట్‌లలో కూడా మరికొంతమంది ఇదే విషయంలో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఒక్క నెలరోజుల్లోనే ఈ భిక్షాటన ముఠాలకు సంబంధించి అరెస్టు అయిన వారి సంఖ్య 37కు చేరుకుంది.

**'తొలిసారి వెళ్తున్నాం'**

తాము సౌదీ అరేబియాకు తొలిసారి వెళ్లేందుకు వచ్చామని నస్రీన్ బీబీ బంధువులు అస్లాం, ఆరిఫ్ పేర్కొన్నారు. అయితే, వీరి కుటుంబం మొత్తం తరతరాల నుంచి భిక్షాటనే చేస్తోందని అధికారులు గుర్తించారు. వీరంతా వీసాలు, విమానం టిక్కెట్ల కోసం ఒక్కో వ్యక్తికి రూ. 2.3 లక్షల చొప్పున ఏజెంట్‌కు చెల్లించారు. 20 రోజులపాటు సౌదీలో ఉండేందుకు వీరు ఏర్పాట్లు చేసుకున్నారు. టిక్కెట్లుతో పాటు ఇతర ఖర్చులు పోగా తమకు 20 నుంచి 30 వేల రూపాయలు మిగులుతాయని ఆరిఫ్ వివరించారు. అయితే, పాకిస్తాన్‌లో అరెస్టు అవుతున్నా... సౌదీలో తమకు సాయం చేస్తున్నవారి పేర్లు చెప్పడం లేదు. ఈ విషయంపై ఎఫ్ఐఏ డిప్యూటీ డైరెక్టర్ ముహమ్మద్ రియాజ్ ఖాన్ నేతృత్వంలో ఇప్పుడు ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది.

**ఇదంతా ఓ ముఠా చేస్తున్న కుట్ర :**

సౌదీ అరేబియాకు భిక్షాటన కోసం వెళ్లడమనేది 'వ్యవస్థీకృత నేరం'గా మారిపోయిందని పాకిస్తాన్ ఎఫ్ఐఏ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ రియాజ్ ఖాన్ వెల్లడించారు. "మా దర్యాప్తులో ఇలాంటి చాలా గ్యాంగ్‌లు పాకిస్తాన్‌తో పాటు విదేశాల్లోనూ క్రియాశీలంగా పనిచేస్తున్నట్లు తేలిందటన్నారు. "తాజా కేసులో ఈ నలుగురు సంపాదించిన దానిలో సగం డబ్బు ఆ ఏజెంట్‌కు వెళ్తోంది. ఎందుకంటే వీరికి ట్రావెల్ డాక్యుమెంట్లు, వీసాలతోపాటు సౌదీలో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు సంబంధిత ఏజెంట్లే చూసుకుంటున్నారు" అని వెల్లడించారు. యాచకులను నియమించుకునేందుకు ఒక ఫేస్‌బుక్ పేజీ నడుపుతున్న ఓ ఏజెంట్ తో మాట్లాడిన సందర్భంలో "ఇక్కడ మీకు పాకిస్తానీ రూపాయల్లో డబ్బు వస్తుంది. అదే సౌదీలో అయితే రియాల్స్ వస్తాయి. అక్కడ చాలా తేడా ఉంటుంది" అని ఆయన చెప్పారు. ఉమ్రా, ఉద్యోగాల పేరుతో చాలా మందిని తాను సౌదీకి పంపిస్తుంటానన్నారు. ఒక్కోసారి 15 మందిని, ఒక్కోసారి 25 మందిని పంపిస్తామని, ఐదు నెలలుగా తాము ఇదే పనిచేస్తున్నామని ఆ ఫేస్‌బుక్ పేజీ నిర్వాహకుడు తేల్చి చెప్పారు. పాకిస్తాన్‌లో ఇతర ఏజెంట్ల తరహాలోనే వీరు కూడా భిక్షాటన కోసం వ్యక్తులను నియమించుకునేందుకు ఫేస్‌బుక్, వాట్సాప్‌లను ఉపయోగిస్తున్నారు. నిజానికి చాలా మంది కూలి పని కోసం వీరిని ఆశ్రయిస్తుంటారు. అయితే, ఏ పనీ దొరకనప్పుడు వీరిని భిక్షాటన వైపు ఏజెంట్లు మళ్లిస్తుంటారు. దర్యాప్తులో తేలిన వాస్తవాలు ఇవే.







**పర్యాటకుల పేరుతో వెళ్తున్న వారి బ్యాగులో భిక్షాటన పాత్రలు**

సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్ దేశాల నుంచి సమాచారం తీసుకుని, కొంతమంది ప్రయాణికులను ఆర్థిక పరిస్థితులపై దర్యాప్తు ప్రొఫైలింగ్ చేశామని ఎఫ్ఐఏ డిప్యూటీ డైరెక్టర్ ఖ్వాజా హమ్మదుల్ రెహ్మాన్ చెప్పారు. "ఇక్కడ ప్రొఫైలింగ్ అంటే ప్రయాణికులకు సంబంధించి ముఖ్యమైన వివరాలను పరిశీలించడం. ఉమ్రా (ఆధ్యాత్మిక పర్యటన) కోసం వారు సౌదీ అరేబియాకు వెళ్లాలని భావిస్తే, వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? వారికి అసలు ఈ యాత్ర చేపట్టగల సామర్థ్యముందా...? గతంలో వీరు ఎప్పుడైనా మరే ఇతర దేశమైనా పర్యటించారా..? వీరి కుటుంబ సభ్యుల పూర్వా పరాలు వంటి వివరాలను పరిశీలిస్తాం" అని చెప్పారు. ప్రొఫైలింగ్‌లో భాగంగా హోటల్ బుకింగ్స్, రిటర్న్ టికెట్లు, వారి చేతిలో డబ్బు లాంటి వాటిని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రొఫైలింగ్ ద్వారా 2023 సెప్టెంబరు 29న 16 మందిని ముల్తాన్ ఎయిర్‌పోర్టులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొత్త మార్గదర్శకాల్లో భాగంగా అనుమానం ఉండే ప్రయాణికులను పిలిపించి విచారిస్తున్నారు. "మేం దృష్టిపెట్టిన వారిలో దాదాపు అందరూ యాచకులనే' గుర్తించామని ఖ్వాజా హమ్మదుల్ రెహ్మాన్ చెప్పారు. "వీరు ఎవరూ హోటల్స్ బుక్ చేసుకోలేదు. వీరి ఆర్థిక పరిస్థితి ఉమ్రా యాత్రకు వెళ్లే స్థాయిలో లేదు. కొందరి లగేజీల్లో భిక్షాటనకు ఉపయోగించే పాత్రలు కనిపించాయి. ఇంత కంటే మరే ఆధారాలు కావాలి... వారు యాత్రికులు కాదు భిక్షాటకు వెళ్తున్నవారని.." అన్నారు.

**పట్టుబడిన యాచకుల్లో 90 శాతం మంది పాకిస్థాన్‌కు చెందినవారే :**


విదేశాల్లో పట్టుబడిన యాచకుల్లో 90 శాతం మంది పాకిస్థాన్‌కు చెందినవారేనని సౌదీ అరేబియా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విదేశీ పాకిస్థానీలపై సెనేట్ కమిటీకి వెల్లడించింది. "పాకిస్థానీ యాచకులు జియారత్ (తీర్థయాత్ర) ముసుగులో మధ్యప్రాచ్య దేశాలకు వెళతారు. చాలా మంది ప్రజలు ఉమ్రా వీసాలపై సౌదీ అరేబియాను సందర్శిస్తారు, ఆపై భిక్షాటన-సంబంధిత కార్యకలాపాలలో మునిగిపోతారు," అని విదేశీ పాకిస్థానీల కార్యదర్శి జీషన్ ఖంజదా గత నెలలో సెనేట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో చెప్పారు. బిచ్చగాళ్లలో ఎక్కువ శాతం మంది అక్రమ మార్గా ల ద్వారా విదేశాలకు రవాణా చేయబడుతుందని పేర్కొంది. మంత్రిత్వ శాఖ కార్యదర్శి సెనేట్ ప్యానెల్‌కు వెల్లడించారు. "పాకిస్థానీ యాచకులు జియారత్ (తీర్థయాత్ర) ముసుగులో మధ్యప్రాచ్య దేశాలకు వెళతారు. చాలా మంది ప్రజలు ఉమ్రా వీసాలపై సౌదీ అరేబియాను సందర్శిస్తారు, ఆపై భిక్షాటన-సంబంధిత కార్యకలాపాలలో మునిగిపోతారు," అని విదేశీ పాకిస్థానీల కార్యదర్శి జీషన్ ఖంజదా గత నెలలో సెనేట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో వెల్లడించారు. "ఈ అరెస్టుల కారణంగా ఇరాక్ మరియు సౌదీ రాయబారులు మాట్లాడుతూ ఇరాన్, ఇరాక్, సౌదీ జైళ్లు పాక్ నుండి అక్రమంగా వచ్చిన వారితో కిక్కిరిసిపోయాయని నివేదించారు.'

' మక్కా గ్రాండ్ మసీదులో అరెస్టయిన పిక్‌పాకెట్లలో ఎక్కువ మంది పాకిస్థానీ జాతీయులే అని ఖంజదాను ఉటంకిస్తూ ది అంతర్జాతీయ దినపత్రిక పేర్కొంది.

పాకిస్తాన్ లో కొత్త ప్రభుత్వం త్వరలో కొలువు తీరనుంది. ఆరుపార్టీల కూటమి సహాయంతో పీఎంఎల్ఎన్ నాయకుడు షెహబాజ్ షరీఫ్ పాకిస్తాన్ తదుపరి ప్రధానమంత్రిగా ఆపార్టీలు బలపరిచాయి. దీంతో పాక్ సంకీర్ణ ప్రభుత్వం తొలుత ధరలను అదుపులో పెట్టేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్లే అక్కడి ప్రజలు ఆకలితో అలమటించే రోజులు కనుమరుగవుతాయి. అలాగే గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను కూడా ప్రజలకు చేరువలో ఉండేలా జాగ్రత్తపడాలి. ఆ తరువాత ఆకలిని చంపుకోవడానికి దేశ సరిహద్దులు దాటిపోతున్న నిరుపేదలు స్వదేశంలోనే కడుపు నింపుకునే పరిస్థితులు ఏర్పడేలా కొత్త ప్రభుత్వం కృషి చెయ్యాలి. లేదంటే పాకిస్తాన్ దేశం పరువు ప్రతిష్ట మంటగలిసే ప్రమాదం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ సమస్య కొత్త ప్రభుత్వానికి ఒక సవాల్‌గానే నిలిచిపోనుంది.

-వి.వి.వెంకటేశ్వరరావు, 6300866637.

# పరీక్షలు ధీమాగా రాయాలి



వార్షిక పరీక్షలైనా, ప్రవేశపరీక్షలైనా దగ్గరపడుతున్నాయంటే విద్యార్థులలో భయంతో కూడిన కొంత ఆందోళన మామూలే. ఇది కాస్తా ఎక్కువయితే ఒత్తిడి పెరిగిపోయి పరీక్షలలో వచ్చిన సమాధానాలను కూడా రాయలేని పరిస్థితి ఎదురవుతుంది. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితిని జయించటం సాధ్యమే.

కళాశాలలో, తరగతిలో చురుగ్గా ఉండే విద్యార్థులు చాలా మంది ఉంటారు. అలాంటి విద్యార్థులలో మంచి మార్కులు తెచ్చుకోగలమని నమ్మకం, విశ్వాసం ఉంటుంది. ఉపాధ్యాయులలో, అధ్యాపకులలో , తల్లిదండ్రుల లో అలాంటి నమ్మకమే ఉంటుంది. కానీ ఫిబ్రవరి, మార్చి రాగానే  పరీక్షలు సమీపిస్తున్న కొద్దీ వారిలో కొందరిలో ప్రవర్తనలో మార్పు స్టార్ట్ అవుతుంది. ప్రీ ఫైనల్  పరీక్షలు రాసేటపుడు తెలిసిన అంశాలు కూడా సరిగా గుర్తురావటం లేదు. వారిలో ఆందోళన మొదలవుతుంది. సబ్జెక్ట్ లో ఎంతో ఫాస్ట్ గా ఉన్నప్పటికీ పరీక్షల సమయంలో ఆ అంశాలు గుర్తుకు రావడమే ముఖ్యం. దీనికి కారణం పరీక్షలనగానే ఒత్తిడి పెరిగిపోతుంది. కనిపించిన ప్రతి వారు కూడా ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ అవుతున్నావు. ఇప్పుడు రాసే ఎగ్జామ్స్ బోర్డ్ ఎగ్జామ్స్ కదా అని అడిగే సరికి అప్పటి వరకూ ఉన్న ధైర్యం కాస్తా సన్నగిల్లుతుంది. సరిగా చదవలేమో అనే కంగారు. అయ్యో నేను చదివినవి పరీక్షా పత్రంలో రాకపోతె ఎలాగా అని, చదివినవి ఆ సమయంలో గుర్తుకు రాకపోతే నా పరిస్థితి ఏమిటీ ఇలా అనవసర భయాలు వెంటాడుతుంటాయి. సంవత్సరం చదివినదంతా ఎగ్జామ్స్ సమయంలో రివిజన్ చేసుకొని, పై చదువులకు భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలను రాయడం తేలికైన పనేం కాదు.

**పరీక్షల ఒత్తిడి కలగడానికి ప్రధానమైన కారణాలు:**

**ప్రస్తుత విద్యావిధానం:** పరీక్షల అనంతరం పై చదువులకు వెల్లాలంటే  రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంట్రన్స్ పరీక్షలు రాయాల్సిందే. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ కోర్సుల్లోనైనా  సీటు సంపాదించాలంటే తప్పనిసరిగా మంచి ర్యాంకు తెచ్చుకోవాల్సిందే.

**అందరూ విద్యార్థికి టార్గెట్ ఇచ్చే వారే:** తల్లిదండ్రులూ, పాఠశాల యాజమాన్యాలు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరూ చదివే విద్యార్థికి టార్గెట్ ఇచ్చే వారే. ఆ టార్గెట్ ను అందుకోవడానికి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి విద్యార్థి నానా కష్టాలు పడుతుంటాడు. ప్రస్తుత పరిస్థితులల్లో  'మరేమీ ఫర్వాలేదు, ఆందోళన పడవద్దు' అని ధైర్యం చెప్పాల్సిన తల్లిదండ్రులే తమ పిల్లలు సరిగా పరీక్ష రాస్తారో లేదో, ర్యాంకు వస్తుందో రాదోనని ఆందోళనలకు గురవుతుంటారు. తల్లిదండ్రుల ఆందోళనలతో విద్యార్థి మరింత ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉంది.

**అనవసర ఆలోచనలు:** తన తోటి  స్నేహితులంతా  మార్కులు, ర్యాంకుల కోసం తీవ్రంగా పడుతున్న శ్రమ, ప్రొద్దున రాత్రి చదువుతున్న తీరును చూస్తూ వారి కంటే ఎక్కువ మార్కులు సాధించాలని, మార్కులు సాధించకపోతే జీవితం అంతా ఏమవుతుందోనన్న ఆలోచనలూ వెంట పడుతుంటాయి.

**ఫెయిల్యూర్ భయం:** గతంలో ఏదైనా సబ్జెక్ట్ లో తక్కువ మార్కులు రావడం, ఆ సబ్జెక్ట్ చాలా కఠినంగా ఉంటుంది ఎప్పుడు రాసినా తక్కువ మార్కులే వస్తున్నాయి ఇప్పుడు కూడా ఇలాగే మళ్ళీ విఫలమవుతానేమోనని భయం.

**సమయాభావం:** చాలామంది విద్యా సంవత్సరమంతా ఎంజాయ్ చేసి పరీక్షలు దగ్గరపడినపుడు పుస్తకాలను ముందు పెట్టుకుని చదవడం ప్రారంభిస్తారు. ఈ కొద్దిరోజుల్లో ఇంత సిలబస్ పూర్తిచేయలేమోమనే ఆందోళన, ఒత్తిడి మొదలవుతాయి.

**నెగెటివ్ ఆలోచనలు:** పరీక్షలలో తెలిసిన ప్రశ్నలు వస్తాయో రావో, వచ్చినా పేపర్ వాల్యువేషన్ చేసే వారు మార్కులు సరిగా వేస్తారో, వేయరో అనే నెగెటివ్ ఆలోచనలు.

**ఆత్మవిశ్వాసం సన్నగిల్లడం:** మంచిగా చదివే విద్యార్థుల్లో సైతం ఆత్మవిశ్వాసం లోపించడం వల్ల పరీక్షలు సమీపిస్తుండగానే భయం, ఒత్తిడీ మొదలవుతాయి. వాటిని అధిగమించడానికి ఈ క్రింది వాటిని ఫాలో అయితే పరీక్షలు రాయడం, మార్కులు సాధించడం తేలిక అవుతుంది.

ఉల్లాసం ఉత్సాహం: పరీక్షల సమయంలో విద్యార్థులు ఉల్లాసం, ఉత్సాహంగా ఉండాలి. మనసును హాయిగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. సమయం దొరికినపుడు మనసుకు సరిపడా విశ్రాంతిని ఇవ్వాలి.

**సబ్జెక్ట్ మీద పట్టు:** ప్రిపరేషన్ మార్కుల కోసం కాకుండా సబ్జెక్టు మీద పట్టు కోసం కృషి చేయడం అలవాటు చేసుకోవాలి. ఎంసెట్ లాంటి ప్రవేశపరీక్షలు రాయబోయేవారికి సబ్జెక్టు మీద అవగాహన ఎంతో అవసరం. పరీక్షలు ప్రారంభ సమయం దాకా సిలబస్‌ను అలాగే ఉంచకుండా ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా చదవాలి. సబ్జెక్ట్ లో అనుమానాలు వస్తే వాటిని ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. పరీక్షలప్పుడు వచ్చే సందేహాలు ఎక్కువ ఒత్తిడికి గురిచేస్తాయి. చదివిన పాఠాల్లో ముఖ్యమైన అంశాలను బులెట్ పాయింట్లుగా నోట్ చేసుకోవాలి. వాటిని తెలిసిన విషయాలతో లింక్ ఏర్పాటు చేసుకుంటే  ఎప్పటికీ మర్చిపోయే అవకాశం ఉండదు

**రివిజన్:** పరీక్షల సమయంలో ప్రతి సబ్జెక్ట్ కు తగు సమయం కెటాయించుకుని, ప్రణాళిక ప్రకారంగా రివిజన్ చేసుకోవాలి. నిర్వచనాలు, పట్టికలు, సూత్రాలు, రసాయనిక సమీకరణాలు, స్పెల్లింగులు పూర్తి స్తాయిలో అర్థం చేసుకుంటూ చదివి గుర్తుపెట్టుకోవాలి. రివిజన్ సమయంలో చదవడానికి సులభంగా ఒక పేపర్ పైన రాసుకుని చదువుకునే గది గోడ పైన అంటించుకోవాలి.

**గత ప్రశ్నాపత్రాల జవాబులు ప్రాక్టీస్ చేయాలి:** గత సంవత్సరాల ప్రశ్నపత్రాలకు నిర్దిష్ట సమయంలో జవాబులు రాయటం మంచిది. దీనివల్ల పరీక్షపై ఉండే భయం తగ్గిపోయి, ప్రశ్నలు ఏ విధంగా ఉంటాయో అవగాహన ఏర్పడుతుంది. ఒకటే ప్రశ్నను తిప్పితిప్పి ఎన్ని రకాలుగా ఇస్తారో అవగాహన వస్తుంది. నిర్దేశిత సమయంలో ప్రశ్నాపత్ర జవాబులు పూర్తిచేయడం తెలుస్తుంది.

**శారీరక వ్యాయామం:** రోజూ కనీసం అరగంట సేపు శారీరక వ్యాయామం చేస్తే శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి మేలు, మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

**మీకు మీరే బాస్ :** మీ ఆలోచనా విధానం, మీ నిర్ణయాలు, పరీక్షలో ఏం చేయాలి అనే దృఢ నిశ్చయంతో పరీక్షకు సన్నద్ధం కండి. పరీక్షలో మీరు తీసుకొనే నిర్ణయానికి మీరే బాస్ అనే పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెల్లాలి.

**– డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి స్పెషల్ ఎడ్యుకేటర్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సెలర్ 9703935321**

# చింత చిగురును మిస్ చేసుకోకండి

## దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి..



చింత చచ్చినా పులుపు చావలేదు.  అన్న సామెతను మీరు వినే ఉంటారు. ఆయా సందర్భాల్లో దీన్ని మనం పోలిక కోసం ఉపయోగిస్తుంటాం. అయితే పులుపు సంగతి ఎలా ఉన్నా చింతను తీసుకోవడం వల్ల మనకు ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. ప్ర ధానంగా ఈ కాలంలో విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల మనకు ఆరోగ్యం కూడా కలుగుతుంది. ఈ క్రమంలో చింత చిగురును నిత్యం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

1. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది.
2. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చింత చిగురు చెడు కొలెస్ట్ర రాల్ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్ట్ర రాల్ను పెంచుతుంది.
3. వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింత చిగురును వాడాలి. ఎందుకంటే ఇందులోని ఔషధ కారకాలు వైరస్ ఇన్ఫెక్షన్లపై పోరాడుతాయి.
4. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.–
5. వేడి వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది.
6. గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
7. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది.
8. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది.
9. చింత చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధి లభిస్తాయి. ఇందు వల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు దీంట్లో ఉన్నాయి.
10. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
11. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి.
12. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారు చింత చిగురును తమ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.
13. డయాబెటిస్ ఉన్న వారు కూడా చింత చిగురును వాడవచ్చు. ఇది వారి రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.
14. ఆల్కహాల్ను ఎక్కువగా సేవించడం వల్ల కలిగే హ్యాంగోవర్ నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది.
15. చింత చిగురును పేస్టు చేసి దాన్ని కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది.
16. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది.
17. నేత్ర సంబంధ సమస్యలను కూడా చింత చిగురు దూరం చేస్తుంది. కళ్లు దురదగా ఉన్నప్పుడు కొంత చింత చిగురు తింటే ఉపశమనం కలుగుతుంది.

హర్ష చెముడు... వైవా హర్షగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు. తనదైన నటనతో పలు సినిమాలలో నవ్వించాడు. తనకు అవకాశం వచ్చినప్పుడు, భావోద్వేగభరిత పాత్ర లభించినప్పుడు కంటతడి కూడా పెట్టించారు. ఇప్పుడు ఆయన కథానాయకుడిగా సుందరం మాస్టర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దివ్యశ్రీ పాద కథానాయక. మాస్ మహారాజా రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు సంయుక్తంగా నిర్మించారు. ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మరి సినిమా ఎలా ఉంది? రివ్యూలో తెలుసుకోండి.

**కథ:**పాడేరుకు 90 కిలోమీటర్ల దూరంలో మిరియాల మిట్ట అనే గూడెం ఉంది. జనజీవన స్రవంతికి, దూరంగా బాహ్య ప్రపంచంతో ఎటువంటి సంబంధాలు లేకుండా... అక్కడి ప్రజలందరూ ఓ కుటుంబంలా జీవిస్తూ ఉంటారు. తమ ఊరికి మరొకరిని రానివ్వరు. అటువంటి మిరియాల మిట్ట నుంచి తమకు ఒక ఇంగ్లీష్ టీచర్ కావాలని ప్రభుత్వానికి లేఖ రావడంతో సుందర్ రావు (హర్ష చెముడు)ను పంపిస్తారు. సుందర్ రావును మిరియాల మిట్ట పంపించే ముందు ఎమ్మెల్యే (హర్ష వర్ధన్) తనకోసం అక్కడ ఓ పని చేసి పెట్టమని అడుగుతాడు. ఆ ఊరిలో విలువైనది ఒకటి ఉందని, అదేమిటో తెలుసుకుని తనకు చెప్పమంటాడు. మూడు రోజుల్లో పని ముగించుకుని తిరిగి వద్దామనుకున్న సుందర్ రావుకు మిరియాల మిట్టలో ఎటువంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అతడికి ఇంగ్లీష్ రాదని తెలుసుకున్న అక్కడి ప్రజలు ఏం చేశారు? విలువైనది సుందర్ రావుకు దొరికిందా? లేదా? చివరికి అతడు ఏం తెలుసుకున్నాడు? అనేది సినిమా.

**విశ్లేషణ:** బాగా ఏడ్చిన వ్యక్తి నవ్వించగలడు – ఓ రచయిత చెప్పిన మాట! నవ్వించే వ్యక్తి ఏడిపించగలడు కూడా! రాజబాబు, రేలంగి నుంచి బ్రహ్మానందం వరకు అనేక మంది కమెడియన్లు అవకాశం దొరికినప్పుడు తమ నటనతో కంటతడి పెట్టించారు. హర్ష చెముడుకు కొన్ని సినిమాల్లో అటువంటి సన్నివేశాలు వచ్చాయి. హీరోగా తన తొలి సినిమాకు కామెడీతో పాటు ఎమోషన్ ఉండేలా చూసుకున్నారు హర్ష. మరి, ఈ సినిమా ఎలా ఉంది? అనేది చూస్తే...



సంపాదన, సుఖం, స్వార్థం – మనిషి కోరికకు, ఆలోచనలకు ఏ పేరు పెట్టినా, వాటి వేటలో జీవించడం మానేస్తున్నాడని చెప్పడమే 'సుందరం మాస్టర్' కథలో మెయిన్ పాయింట్. మనసులో ఆలోచనల బరువు దింపేస్తే ప్రశాంతంగా జీవించవచ్చని ఓ చక్కటి సందేశం కూడా ఇచ్చారు. సందేశం అనే గుళికకు వినోదం పూత పూశారు. వినోదం

హర్ష చెముడు నుంచి ప్రేక్షకులు వినోదం ఆశిస్తారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్ ఆ సంగతి గ్రహించారు. అందుకని, హర్ష నుంచి ఆశించే కామెడీని ఫస్టాఫ్‌లో ఉండేలా చూసుకున్నారు. ఇంటర్వెల్ తర్వాత అసలు కథ, కమామీషు, సందేశం చెప్పారు. ఇంగ్లీష్ టీచింగ్, స్పెల్లింగ్స్ నేపథ్యంలో సన్నివేశాలు నవ్వించాయి. ఇంటర్వెల్ వరకు కథ లేకున్నా ఆ కామెడీతో బాగానే నడిచింది. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. కథలోకి వెళ్లడంతో కామెడీ తగ్గింది. ఎమోషన్స్ అంతగా వర్కవుట్ కాలేదు. దాంతో సినిమా సోసోగా ఉంటుంది.

హర్ష చెముడు క్యారెక్టరైజేషన్ బాగా రాసుకున్నారు. అయితే... ఇంటర్వెల్ తర్వాత ఆ పాత్రకు తగ్గ సన్నివేశాలు పడలేదు. నేతన్న మరణించే సన్నివేశం సరిగ్గా తీస్తే ప్రేక్షకుల మనసులలో బలమైన ముద్ర వేసేది. ఎమోషన్స్ అన్నీ పైపైన తీసుకుంటూ వెళ్లారు. హీరోయిన్ దివ్య శ్రీపాద పాత్రకు, హీరోతో ప్రేమ కథకు సరైన ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఆ ప్రేమకథను పైపైన టచ్ చేసుకుంటూ వెళ్లారు తప్ప సరిగా తీయలేదు. కథలో పెద్దగా ట్విస్టులు ఏమీ లేవు. క్లైమాక్స్ కూడా ఊహించడం పెద్ద కష్టం కాదు.

'సుందరం మాస్టర్' సినిమాకు శ్రీచరణ్ పాకాల డిఫరెంట్ మ్యూజిక్ ఇవ్వడానికి ట్రై చేశారు. అయితే... అటవీ నేపథ్యంలో సాగిన సినిమాకు ఆ వెస్ట్రన్ మ్యూజిక్ ఎంత మందిని ఆకట్టుకుంటుంది? అనేది సందేహమే. సినిమాటోగ్రఫీ, నిర్మాణ విలువలు బావున్నాయి. చంద్రమౌళి ఆర్ట్ వర్క్ బావుంది. కలపతో నిర్మించిన ఇళ్లు, ఆ అటవీ నేపథ్యాన్ని చక్కగా చూపించారు.

సుందర్ రావు పాత్రకు హర్ష న్యాయం చేశారు. తనదైన శైలిలో నవ్వించారు. రైటింగ్ లోపం వల్ల ఎమోషనల్ సీన్లు అంతగా వర్కవుట్ కాలేదు. దివ్య శ్రీపాద తన పాత్ర పరిధి మేరకు ఉన్నంతలో చక్కగా చేశారు. 'కెజియఫ్'లో ఇనాయత్ ఖలీల్ పాత్రలో నటించిన బాలకృష్ణ... గూడెం పెద్దగా వైవిధ్యమైన పాత్రలో కనిపించారు. ప్రతి పాత్రకు పర్ఫెక్ట్ ఆర్టిస్టును సెలెక్ట్ చేశారు.

'సుందరం మాస్టర్' దర్శకుడు కళ్యాణ్ సంతోష్ రాసుకున్న కథ బావుంది. మనిషి ప్రశాంతంగా జీవించడానికి సంతోషం ముఖ్యమని, డబ్బు కాదని చెప్పాలని ట్రై చేశారు. ఆ ఐడియాను స్క్రీన్ మీదకు తీసుకు రావడంలో పూర్తిగా సక్సెస్ కాలేదు. కామెడీ వర్కవుట్ అయినట్లు ఎమోషన్స్ వర్కవుట్ కాలేదు. ఇటువంటి సినిమాలు ఓటీటీల్లో చూడటానికి బావుంటాయి. ఫార్వర్డ్ ఆప్షన్ ఉంటుంది కనుక!థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ విషయంలో డిజప్పాయింట్ చేస్తాయి. అసలు ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా వెళితే హర్ష చెముడు కామెడీ ఎంజాయ్ చేయవచ్చు

---

సిద్ధార్థ్ రాయ్ ప్రచార చిత్రాలు ప్రేక్షకులను సర్ప్రైజ్ చేశాయి. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల టైపులో ఉంటుందని అనుకున్నారంతా! ఆ రెండిటి కంటే బావుంటుందన్నారు కొందరు. సుమారు వంద మందికి కథ చెప్పానని, అందరికీ నచ్చిందని, కానీ చేయడానికి ఎవరూ ముందుకు రాలేదని యశస్వీ చెప్పారు. ఈ కథ, సినిమాలో ఏం ఉంది? బాల నటుడిగా పలు హిట్ సినిమాలు చేసిన దీపక్ సరోజ్ హీరోగా ఎలా చేశారు? హీరోయిన్ తన్వి నేగి ఎలా చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**కథ:** పన్నెండేళ్లకే ప్రపంచంలో ఉన్న ఫిలాసఫీ పుస్తకాలన్నీ చదివిన కుర్రాడు సిద్ధార్థ్ (దీపక్ సరోజ్). అతనికి ఎమోషన్స్ లేవు... కేవలం అవసరాలు తప్ప! కోరిక కలిగితే దగ్గరలో కనిపించిన అమ్మాయితో మాట్లాడి, ఆమెను ఒప్పించి కోరిక తీర్చుకుంటాడు. క్లాసులో చెబుతున్న పాఠం తనకు తెలిస్తే మధ్యలో వెళ్లిపోతాడు. నిద్ర వస్తే రోడ్డు మీద పడుకుంటాడు. ఆకలి వేస్తే ఆకులు తింటాడు. కేవలం లాజిక్స్ మాత్రమే ఫాలో అయ్యే సిద్ధార్థ్... ఇందు (తన్వి నేగి)ని ఎలా ప్రేమించాడు? ఆమెతో ప్రేమలో ఉన్నప్పుడు ఏం తెలుసుకున్నాడు? సిద్ధార్థ్ అంటే ప్రేమ ఉన్నా సరే అతడితో ఎందుకు బ్రేకప్ చెప్పింది? తనకు ఇందు కావాలని ప్రతి రోజూ వాళ్లింటికి వెళ్లి గొడవ చేసే సిద్ధార్థ్ చివరికి ఏమయ్యాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ:** సకల ఐశ్వర్యాలు, రాజ భోగాలు, బంధాలను త్యజించి గౌతమ బుద్ధునిగా మారిన సిద్ధార్థుడి కథ ప్రజలకు తెలుసు. ఎప్పుడో ఒకప్పుడు విని ఉంటారు. సకల ఐశ్వర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి దూరంగా బతికిన యువకుడు... బంధాల విలువ ఎలా తెలుసుకున్నాడనేది 'సిద్ధార్థ్ రాయ్' కథ. యశస్వీ ఎంపిక చేసుకున్న పాయింట్, చెప్పాలనుకున్న కథ



బావుంది. ఐడియా పరంగా చూస్తే కొత్తగా ఉంది. కానీ, తెరపైకి తీసుకురావడంలో తడబడ్డారు.

సినిమాను 'అర్జున్ రెడ్డి', 'యానిమల్', 'వరల్డ్ ఫేమస్ లవర్' తరహాలో తీయాలని చాలాసార్లు ఓవర్ ది బోర్డు వెళ్లారు. గీత దాటి మరీ మాటలు, సన్నివేశాలు రాశారు. హీరో సిద్ధార్థ్ క్యారెక్టరైజేషన్, అతని సన్నివేశాల విషయానికి వస్తే... విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా సినిమాల ప్రభావం ఉందని అర్థమవుతోంది. 'ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోవడానికి ప్రయత్నించిన ప్రతిసారీ ఫెయిల్ అవుతున్నా' అని ప్రీ క్లైమాక్స్‌లో హీరోకి డైలాగ్ ఉంది. ఎక్స్‌ట్రీమ్ ఎమోషన్స్ చూపించిన సీన్లలో బోల్డ్ ఎక్కువైంది. హీరో రియలైజ్ అయ్యే సీన్లు కొన్ని బాగా తీశారు. ఇక్కడ సమస్య బోల్డ్ సీన్లు కాదు... తాను అనుకున్న రీతిలో సీన్లు తీయడంలో, ఎక్స్‌ట్రీమ్ ఎమోషన్స్ చూపించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యారు. కానీ, కథను ప్రేక్షకులు అందరికీ అర్థం అయ్యేలా తీయడంలో... కథను బ్యాలన్స్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. అవసరమైన దానికంటే నిడివి పెంచుకుంటూ వెళ్లారు. కొన్ని సన్నివేశాలు ఇంతకు ముందు సినిమాల్లో చూసినట్లు అనిపిస్తాయి.

సినిమాలో హీరో ఎన్ని పుస్తకాలు చదివాడు? కథ రాయడానికి, సినిమా తీయడానికి ముందు దర్శకుడు ఎన్ని పుస్తకాలు చదివారు? అనేది ముఖ్యం కాదు. సామాన్యుడికి అర్థమయ్యే భాషలో తీశారా? లేదా? అనేది ముఖ్యం. ప్రీ క్లైమాక్స్‌లో వివిధ పుస్తకాల్లో కోట్స్ గురించి మాథ్యూ వర్గీస్ చెబుతుంటే ప్రేక్షకుడికి అర్థం చేసుకునే టైమ్, గ్యాప్ ఉండవు. పాటలు, నేపథ్య సంగీతం పర్వాలేదు. సినిమాటోగ్రఫీ ఇంకా బాగుండాల్సింది. కథ అవసరం మేరకు నిర్మాణ విలువలు ఉన్నాయి.

బాధ, సంతోషం, కోపం... ఏదైనా ఎక్స్‌ట్రీమ్ లెవల్‌లో చూపించడం హీరో సిద్ధార్థ్ రాయ్ క్యారెక్టరైజేషన్. దీపక్ సరోజ్ తన వయసుకు, రూపానికి మించిన క్యారెక్టర్ చేశారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చేసిన అనుభవం ఉండటంతో ఎమోషనల్ సీన్లు బాగా చేశారు. ఆ గడ్డం, పెరిగిన జుట్టు లుక్ సెట్ కాలేదు. హీరోయిన్ తన్వి నేగి బోల్డ్ సీన్లు ధైర్యంగా చేశారు. నటనలో ఇంకా ఓనమాలు దగ్గర ఆగారు. మిగతా నటీనటులు తమ పాత్రల పరిధి మేరకు చేశారు.

'సిద్ధార్థ్ రాయ్' టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడేలా చేశాయి. సినిమా ఆ స్థాయిలో లేదు. 'మితిమీరిన స్పందనలకు తల వంచకు... లొంగకు' అని ఓ పాటలో సాహిత్యం వినబడుతుంది. దర్శకుడు యశస్వీ మితిమీరిన స్పందనలకు తల వంచారు. దాంతో బండి బ్యాలెన్స్ తప్పింది. ఆయన చెప్పాలనుకున్న ఎమోషన్ కంటే బోల్డ్ సీన్లు హైలైట్ అయ్యాయి. జస్ట్ ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌ను ఆ సీన్లు మెప్పిస్తాయంతే! సినిమా డిజప్పాయింట్ చేస్తుంది.

---

ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన హీరోయిన్ ఓరియంటెడ్ సినిమా 'భామాకలాపం' 2022లో విడుదల అయి బ్లాక్‌బస్టర్ అయిన సంగతి తెలిసిందే. దీంతో 'భామాకలాపం'కి సీక్వెల్‌గా 'భామాకలాపం 2' తెరకెక్కింది. ఈ సినిమా ఫిబ్రవరి 16వ తేదీన ఆహా ఓటీటీలో డైరెక్ట్‌గా విడుదల అయింది. మొదటి భాగం మర్డర్ మిస్టరీ కాగా, రెండో భాగాన్ని హెయిస్ట్ థ్రిల్లర్‌గా తీశారు. మరి ఈ సినిమా ఎలా ఉంది?

**కథ:** మొదటి భాగం పూర్తయిన దగ్గర నుంచే ఈ భాగం స్టార్ట్ అవుతుంది. పాత ఇంటి నుంచి కొత్త ఇంటికి మారిపోయిన తర్వాత అనుపమ (ప్రియమణి) జీవితం మరింత ఆనందంగా మారుతుంది. యూట్యూబ్‌లో 1 మిలియన్ సబ్‌స్క్రైబర్ మార్కును దాటతారు. తర్వాత పాత ఇంట్లో పని మనిషి శిల్ప (శరణ్య ప్రదీప్) పార్ట్‌నర్‌గా 'అనుపమ ఘుమఘుమ' అనే రెస్టారెంట్‌ను ప్రారంభిస్తుంది. కుకింగ్ ఐడల్ 2023 అనే నేషనల్ లెవల్ కుకింగ్ కాంపిటీషన్‌కు అప్లై చేస్తారు మరోవైపు ఆంథోని లోబో (అనూజ్ గుర్వారా) అనే బిజినెస్ మ్యాన్ కుకింగ్ ఐడల్ ట్రోఫీ అనే పేరుతో యూరోప్ నుంచి డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేయాలని ప్లాన్ చేస్తాడు. అలాగే తనను హీరోయిన్ చేస్తాడనే ఆశతో జుబేదా (సీరత్ కపూర్) ఐదు సంవత్సరాలుగా ఆంథోని లోబోతో ఉంటూ వస్తుంది. ఈ డ్రగ్స్‌ను కొట్టేయాల్సిన పరిస్థితి అనుపమకు ఎందుకు వస్తుంది? ఈ దొంగతనం ఎవరి జీవితాలను మార్చింది? అన్నది తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే.

**విశ్లేషణ:** 'భామా కలాపం' మొదటి భాగంతో పోలిస్తే సీక్వెల్‌లో జోనర్నే



మార్చేశారు. మొదటి భాగం ఒకే అపార్ట్‌మెంట్‌లో జరిగే మర్డర్ మిస్టరీ కాగా, రెండో భాగం హెయిస్ట్ థ్రిల్లర్. ఈసారి స్కేల్ కూడా కొంచెం పెంచారు. సినిమా చాలా సాధారణంగా స్టార్ట్ అవుతుంది. అనుపమ కథ, ట్రోఫీ కథ, మరో పోలీసాఫీసర్ కథ సమాంతరంగా జరుగుతూ ఉంటాయి. ఎక్కడైతే ఈ మూడు కథలూ కలుస్తాయో అక్కడ నుంచి సినిమాలో వేగం పెరుగుతుంది. ఈ సినిమాకు అతి పెద్ద ప్లస్ పాయింట్ ప్రియమణి, శరణ్య ప్రదీప్‌ల మధ్య కెమిస్ట్రీనే. వీరిద్దరూ కలిసి కనిపించిన సీన్లలో ఫన్ బాగా వర్క్ అవుట్ అయింది. బయట నుంచి ఒకరు ఉండి టీమ్‌ను నడిపించడం, లోపల ఉన్నవాళ్లు దొంగతనాన్ని ఎగ్జిక్యూట్ చేయడం అనే పాపులర్ ఫార్ములాను ఇందులో కూడా ఫాలో అయ్యారు. ఇలాంటి హెయిస్ట్ థ్రిల్లర్లకు దొంగతనాన్ని ఎలా చేశారు అనే విధానమే ప్రధాన ఆయువు పట్టు. కానీ ఆ విషయంలో 'భామా కలాపం 2' కాస్త వెనకబడుతుంది. ఆ హెయిస్ట్ ఎపిసోడ్ ప్రిడిక్టబుల్‌గా అనిపించడమే కాకుండా అంత ఎక్సైటింగ్ ఫీల్‌ను కూడా ఇవ్వదు. ప్రియమణి మల్టీ టాస్కింగ్, ఆ సమయంలో శరణ్య ప్రదీప్ కన్ఫ్యూజన్ కాస్త నవ్విస్తాయి. సెకండాఫ్‌లో ప్రియమణి దొంగతనానికి వెళ్లే ముందు వచ్చే ఒక సీన్ చూస్తే... క్లైమ్యాక్స్‌లో ఏం జరుగుతుందో గెస్ చేసేయవచ్చు. అది పెద్ద కష్టం కూడా కాదు. ఇప్పుడు వస్తున్న చాలా సినిమాల తరహాలోనే సీక్వెల్‌కు లీడ్ ఇచ్చారు. వచ్చే భాగం విదేశాల్లో ఉంటుందన్నట్లు చూపించడం కొసమెరుపు. ప్రియమణి, శరణ్య ప్రదీప్‌ల క్యారెక్టరైజేషన్స్ ఇంట్రస్టింగ్‌గా ఉంటాయి కాబట్టి సరైన స్టోరీలు పట్టుకుంటే ఓటీటీలో ఒక ఫ్రాంచైజీ క్రియేట్ చేయడానికి కూడా స్కోప్ ఉందనుకోవచ్చు. ప్రశాంత్ ఆర్ విహారి స్వరపరిచిన స్వప్న సుందరి పాట వినటానికి, చూడటానికి కూడా బాగుంటుంది. నేపథ్య సంగీతం కూడా బాగుంది. సినిమాటోగ్రాఫర్ దీపక్ యారగెరా విజువల్స్ బాగా తీశారు. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా బాగున్నాయి.

ఇక నటీనటుల విషయానికి వస్తే... ఇంటెలిజెంట్ హౌస్ వైఫ్ పాత్రలో ప్రియమణి ఆకట్టుకుంటారు. ఫస్ట్ పార్ట్ కంటే ఎక్కువ ఇంటెలిజెన్స్‌తో ఇందులో అనుపమ పాత్ర కనిపిస్తుంది. ఆ ఛేంజ్‌ను ప్రియమణి చాలా చక్కగా స్క్రీన్‌పై చూపించారు. ఇక శరణ్య ప్రదీప్ పాత్ర కూడా మొదటి భాగం కంటే మరికొంచెం ఫన్నీగా ఉంటుంది. తను చక్కగా నటించారు.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి

91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com


# 25.2.2024 నుంచి 02.3.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో పరీక్షలు,విద్యాపరమైన విషయాలలో విద్యార్థులు చాలా శ్రమ పడతారు. సమయానికి ఆహార స్వీకరణ మంచిది తగిన విశ్రాంతి అవసరము. జ్ఞాపక శక్తిని మెరుగుపరుచుకునే విషయాల్లో శ్రద్ధ వహించాలి ఉపాసన అంశాలలో కొన్ని అవరోధాలు చికాకును కలిగిస్తాయి. వృత్తిపరంగా శ్రమ బాధ్యత అధికంగా ఉన్నప్పటికీ తగిన గుర్తింపుని గౌరవాన్ని పొందుతారు నూతన ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక విషయాలలో స్థిరాస్తుల అంశాలలో వాతావరణం కొంత చికాకుగా ఉన్నప్పటికీ, పెద్దల సహకారంతో దాన్ని అధిగమిస్తారు. భాగస్వామి వృత్తిపరమైన విషయాలలో కొంత అభివృద్ధి మీకు సంతోషాన్ని కలిగిస్తుంది. నూతన వాహన గృహ కొనుగోలు కొరకు ఆలోచనలు అధికం చేస్తారు.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలోభాగస్వామికి ఆదాయం అభివృద్ధి, వృత్తిపరమైన విషయాలలో ఉన్నత అధికారుల సహకారం, కింద పని చేసే సిబ్బంది సహాయం,ఆకస్మికమైన విషయాలలో కొంత లాభం, స్థిరాస్తులు అంశములలో సోదరీ వర్గంతో కొంత ఘర్షణాత్మకమైన వాతావరణం, శుభకార్యాలకు ఆహ్వానాలు.గృహాల్లో ముఖ్యమైన కార్యక్రమాలు ఆలస్యాలు, వాహనములకు సంబంధించిన చిన్నబాటి రిపేర్లు. వారం మధ్యలో మిత్రులను కలుస్తారు. వృత్తిపరమైన విషయాలలో సోషల్ మీడియాలో పెట్టుబడి పెడతారు. స్త్రీల సహకారాన్ని పొందుతారు. భాగస్వామికి గుర్తింపు గౌరవం లభిస్తుంది. విదేశాలలో ఉండే వ్యక్తుల సహకారం లభిస్తుంది. వారి వ్యాపార పరంగా అభివృద్ధి. వృత్తిపరంగా నూతన పెట్టుబడుల కొరకు ఆలోచనలు చేస్తారు.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆత్మీయులతో కలిసి మంచి వాతావరణంలో చిన్నపాటి ప్రయాణాలు గెట్ టుగెదర్లు. మాటలతో అందరినీ ఆకట్టుకుంటారు. కమ్యూనికేషన్ బాగుంటుంది సమయస్ఫూర్తి నిర్ణయాలు తీసుకుంటారు. శారీరక శ్రద్ధ ఆకర్షణ పెరుగుతాయి.సంతోషంగా ఉంటుంది, మిత్రులు తోబుట్టువులు సహకరిస్తారు కళాకారులకు గుర్తింపు. వారం మధ్యలో విద్యార్థులు విద్య మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలి అనవసర విషయాలకు దూరంగా ఉండాలి. కుటుంబ వాతావరణం కొంత ఘర్షణాత్మకంగా ఉంటుంది. ఆకస్మిక ఖర్చులు పెరుగుతాయి. వృత్తిపరమైన, భూ సంబంధ అంశములలో ఉన్నత అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. వాదనలకు దూరంగా ఉండాలి.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోఎదుటివారితో మాటల వల్ల అపార్థాలు రాకుండా జాగ్రత్త వహించాలి. వృత్తిపరంగా ఉన్నతాధికారులతో వాగ్వాదాలకు లోను కాకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి. రావలసిన ధనము సమయానికి అందడంలో కొంత ఆలస్యం ఆటంకం నిరాశను కలిగిస్తుంది కోపాన్ని నియంత్రించుకోవాలి. వృత్తిపరంగా అధిక శ్రమ బాధ్యతలు పెరగడం వల్ల సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి విషయాల్లో శ్రద్ధ వహించాలి. వారం మధ్యలో సామరస్యంగా పనులను వ్యక్తుల సహకారంతో సమస్యలను పరిష్కరించుకుంటూ ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళతారు. భాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. విదేశీ ఆదాయాన్ని, బాగస్వామి తరపున విదేశాలలో ఉన్న ఆత్మీయుల సహాయాన్ని సమయానికి పొందగలుగుతారు.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోమనసుకు కొంత ఆహ్లాదకరంగా ఉంటుం ది, విందు వినదాల్లో పాల్గొంటారు ఇచ్చిన రుణములు తిరిగి రావడం కొంత కష్టం.నూతన ప్రణాళికల కొరకు ఆలోచనలు చేస్తారు. తల్లితండ్రుల సహకారం లభిస్తుంది నూతన పెట్టుబడుల కొరకు గృహ వాహన మార్పుల కొరకు ఆలోచనలు చేస్తారు. బాగస్వామికి వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రమ నూతన బాధ్యతలు. అధికారుల సహకారంలో ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల కొంత నిరాశ ఎదురవుతుంది. సంతానము ఎక్కువ శ్రమతో ఆశించిన ఫలితములు, విద్యార్థులకు ఎలక్ట్రానిక్ సంబంధిత వస్తువుల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి.దూర ప్రదేశాలలో ఉండే వ్యక్తుల సహాయ సహకారములతో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో రావలసిన లాభాలు ఆదాయం అందడంలో కొంత ఆలస్యాలు ఆటంకాలు ఉన్నప్పటికీ సంతానం కొరకు అధిక ఖర్చులు చేస్తారు.వృత్తిపరమైన విషయాలు వ్యాపారలవాదేవిలు కుటుంబ,గృహ, వాహన, భాగస్వామ్య అంశాలు చాలా వరకు మీకు అనుకూలంగా ఉంటాయి. వృత్తి లో అధికారంలో ఉండే వ్యక్తుల సహకారం కొంత నిరాశ కల్పించినప్పటికీ వారం మధ్యలో అనుకూలతే సిద్ధిస్తుంది. సంఘంలో గౌరవము మర్యాద కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. సంతానమునకు అభివృద్ధి విదేశీ అవకాశాలు విద్యలో ముందు ఉండడం మీకు కొంత ఆనందాన్నిస్తుంది. వారం మధ్యలో లకు కళాకారులకు అనుకూలమైన సమయం. రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి గవర్నమెంట్ సంబంధిత టాక్సును చెల్లిస్తారు,



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో విద్యార్థులు చాలా శ్రమ పడతారు. జ్ఞాపకశక్తి పెంచుకోవాలి. భాగస్వామికి ఆధ్యాత్మికపరమైన అంశాలలో, సాంఘిక పరమైన విషయాలలో అభివృద్ధి ఉంటుంది.చిన్న నాటి మిత్రులను కలుస్తారు. విద్యాపరమైన అంశాలలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొన్ని విషయాలలో శ్రమకు తగిన ఫలితాలు వస్తుంది. స్త్రీలకు ఆదాయం అభివృద్ధి కరంగా ఉంటుంది. సంతానమునకు వృత్తిపరమైన అవకాశాలు, ఉన్నత అధికారుల సహాయ సహకారాలు కొంత ప్రయత్నం మీద కష్టంగా అందుతాయి. భూ సంబంధిత వారసత్వ అంశాలలో సోదర వర్గంతో సమావేశాలు, వారం మధ్యలో గవర్నమెంట్ సంబంధిత విషయాలలో రావలసిన లాభాలు కొంత ఆలస్యం ఆటంకం.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో విద్యార్థులు అధిక శ్రమతో ఆశించిన ఫలితాలను పొందుతారు. వృత్తిపరమైన బాధ్యతలు అధికంగా ఉంటాయి శ్రమ ఎక్కువగా ఉంటుంది ఆరోగ్యం మీద శ్రద్ధ పెరుగుతుంది.మిత్రులతోబుట్టులు సహకారంతో కష్టం మీద పనులు నెరవేర్చుకుంటారు. అలంకరణ వస్తువులు కొంటారు.వారం మధ్యలో కుటుంబంలోని స్త్రీల సహకారం పొందుతారు. ఉన్నత అధికారుల సాయం కొరకు చేయు ప్రయత్నాలలో ఆలస్యం ఆటంకం ఇబ్బంది కలిగిస్తుంది వారం మధ్యలో భాగస్వామితో అపార్థాలు రాకుండా జాగ్రత్త వహించాలి. దూర ప్రదేశాలలో ఉండే చిన్ననాటి మిత్రుల సహకారం బాగుంటుంది.ధైర్యము, మీ మీద మీకు నమ్మకము పెరుగుతుంది. ఒక వార్త ఆనందాన్ని కలిగిస్తుంది. విదేశీ ఉపాధి కొరకు ప్రయత్నాలు చేస్తారు. వారము చివరిలో ఆత్మీయులైన వ్యక్తుల కొరకు ఖర్చు



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో భగవంతుని ఉపాసనాపరమైన అంశాలలో కొన్ని అవరోధాలు ఎదుర్కొంటారు. ప్రయాణాలు కొంత చికాకును కలిగిస్తాయి. విశ్రాంతి లేని పనుల వల్ల వాటి ఫలితాల వలన కొంత అసంతృప్తి ఉంటుంది. భాగస్వామితో , సంతానముతో అపార్థములు రాకుండా ఆలోచించి మాట్లాడాలి. ఆర్థికపరమైన విషయాలలో కుటుంబ పెద్దల సహకారాన్ని ఆశిస్తారు. వారం మధ్యలో కమ్యూనికేషన్ విషయాలలో ఆత్మీయుల మధ్య కొన్ని రకాలైన చికాకులు ఇబ్బంది పడతాయి. ముఖ్యమైన విషయాలకి మధ్యవర్తిత్వం మంచిది కాదు. వారం చివరిలోసంతానం కొరకు, బహుమాన రూపంలో ఖర్చులు అధికంగా చేస్తారు. వృత్తిపరంగా రావలసిన ఆదాయాన్ని అందుకుంటారు, నూతన వృత్తుల కొరకు ప్రయత్నాలు చేస్తారు.



## మకర రాశి

ఉత్తరషాడ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో సంఘంలో గౌరవం, వృత్తిపరమైన అభివృద్ధి, నూతన వ్యక్తుల పరిచయాలు, ఆరోగ్య విషయాలు తీసుకోవాలి ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి ప్రతి విషయంలోన ఆలస్యాలు ఆటంకాలు చికాకును కలిగిస్తాయి.సంబంధము లేని విమర్శలు మనసుని ఇబ్బంది పెడతాయి. సంతానమునకు కొత్త అవకాశాలు ఉన్నప్పటికీ వారము మధ్యలో మీ మాటల వల్ల కుటుంబ సభ్యులలో అపార్థాలకు అవకాశము. స్త్రీల తో ఘర్షణలు రాకుండా జాగ్రత్త పడాలి. స్థిరాస్తుల అంశాలలో రియల్ ఎస్టేట్ రంగంలో వారితో మెలకువగా వ్యవహరించాలి.మానసిక ప్రశాంతత తగ్గుతుంది. వృత్తిపరంగా నూతన ప్రయత్నాలు, పెద్దల సహకారం.పరిచయములేని వారు మోసం చేసేందుకు అవకాశం ఉంది. ఎ



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు


వార ప్రారంభంలో నూతన వ్యక్తుల పరిచయాలు. విద్యార్థులకు పోటీ తత్వం పెరుగుతుంది. శ్రమకి తగిన ఫలితాన్ని పొందుతారు. ఆరోగ్య మీద శ్రద్ధ అధికంగా ఉంటుంది రోగనిరోధక శక్తిని పెంచుకుంటారుసంఘంలో పలుకుబడి పెరుగుతుంది సామాజిక సేవ చేస్తారు. చాలా ఉత్సాహంగా ఉంటారు భాగస్వామికి సంబంధించిన ఖర్చు అధికంగా ఉంటాయి రుణములు చెల్లిస్తారు కొత్తరుణం కొరకు ప్రయత్నం చేస్తారు. సేవకులు సహకరిస్తారు. కుటుంబంలోని వ్యక్తులకు నూతన వృత్తిలో అవకాశాలు. సంతానానికి అభివృద్ధి. ఆత్మీయు లైన మిత్రులతోనూ సోదరీ వర్గంతోనూ సమావేశాలు చర్చలు. కొత్త బహుమానాలు అందుకుంటారు. వారం మధ్యలో ఆరోగ్యమే శ్రద్ధ అవసరము, మానసిక ప్రశాంతత తగ్గుతుంది



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోరావలసిన రుణములు అందుకుంటారు. విద్యార్థులు గట్టి శ్రమ మీద పరీక్షలకు సిద్ధం అవు తారు. సంతానము అభివృద్ధి కరంగా ఉంటుంది. గవర్నమెంట్ వృత్తుల కొరకు పోటీ పరీక్షలకు సంతానము చేయు ప్రయత్నాలకు మీ ఆత్మీయుల సహకారం తోడ్పాటు అందిస్తారు. వారం మధ్యలో ముఖ్యముగా స్త్రీ సంతానం వృత్తి పరంగా చేసే ప్రయత్నాలలో అభివృద్ధికరంగా ఉంటుంది. ఉన్నత అధికారులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. విదేశాల కొరకు ఆహ్వానాలని అందుకుంటారు. వారం చివరిలోభాగస్వామి మరియు తల్లి ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలి. రీసర్చ్ చేయు విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. చేయి ప్రయత్నాలు సంతృప్తికరంగా ముందుకు సాగుతాయి.


పూజా హెగ్డే